RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 45 | బుధవారం, మార్చి 13, 2024 | పేజీలు : 4

### 4 రాష్ట్రాలలో ఎన్ఐఎ సోదాలు

న్యూఢిల్లీ: ఉగ్రవాదులకు, గ్యాంగ్‌స్టర్లకు మధ్య సంబంధాలు ఉన్నాయన్న కేసులో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఎ) మంగళవారం సోదాలు నిర్వహించింది. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం చండీగఢ్‌లోని 30 ప్రదేశాలలో ఎన్ఐఎ సోదాలు కొనసాగుతున్నట్లు వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదులకు, మాఫియాకు మధ్య సంబంధాలను, వాటి మధ్య పరస్పర మౌలిక సదుపాయాల సహకారాన్ని విచ్ఛిన్నం చేయడంలో భాగంగా ఇటీవలి కాలంలో కొత్త వ్యూహాలకు ఎన్ఐఎ పదును పెట్టింది.

### ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ మహిళా రైతు బజార్లు...

# కేబినెట్ ఆమోదం

**హైదరాబాద్ మార్చి, 12 :** మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఇందులో భాంగంగానే మహిళల కోసం అనేక సంక్షేమా పథకాలను తీసుకొస్తున్నామని చెప్పారు. మంగళవారం సచివాలయంలో రాష్ట్రమంత్రి వర్గం సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించింది. అనంత రం మీడియా ద్వారా కేబినేట్ లో తీసు కున్న కీలక నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా



ఇప్పటికే మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని చెప్పారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కూడా ఇస్తున్నామన్నారు. త్వరలో ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ మహిళా రైతు బజార్ల ఏర్పాటు చేస్తామా తెలిపారు. ఇక, మహిళా సంఘాలకు రూ.10లక్షల వరకు బీమా ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు.

### ఆ మూడు పార్టీల జెండాలు వేరైనా..

# అజెండా ఒక్కటే...

### : అమిత్ షా


**హైదరాబాద్ / ఎల్బీ స్టేడియం:** అయోధ్యలో రామమందిరాన్ని పూర్తి చేసి ప్రజల కల సాకారం చేశామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మోడీని మూడోసారి ప్రధానిని చేయాలని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్ లో బిజెపి సోషల్ మీడియా ఇన్ ఛార్జిలతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లోనూ బిజెపిదే విజయమన్నారు. అతి త్వరలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వస్తుందని.. సోషల్ మీడియా ద్వారా ప్రతి ఇంటికి బిజెపి వెళ్లాలన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలపై రూ.వేల కోట్లలో అవినీతి ఆరోపణలు ఉన్నాయని.. కానీ, ప్రధాని మోడీపై ఎలాంటి అవినీతి మరకలు లేవని చెప్పారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీల జెండాలు వేరు..కాని, అజెండా ఒక్కటేనని అన్నారు.



**తెలంగాణలో నిజాం ఆనవాళ్లు లేకుండా చేస్తాం: షా**

త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి 12 సీట్లు రావాల్సిందేనన్నారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఎంఐఎంతో దోస్తీ చేస్తున్నాయని.. మూడు పార్టీలు కూడా కుటుంబ అవినీతి పార్టీలని దుయ్యబట్టారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బిజెపి సభలో అమిత్ షా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ చరిత్ర చూస్తే అన్నీ స్కాములేనని హోంమంత్రి విమర్శించారు. బిఆర్ఎస్ పదేండ్లలో రాష్ట్రాన్ని దోచుకుందని మండిపడ్డారు. కవిత లిక్కర్ స్కామ్, మియాపూర్ భూ కుంభకోణం బిఆర్ఎస్ హయాంలోనే జరిగాయని చెప్పారు. కాంగ్రెస్ గ్యారంటీలు ఇచ్చిందని.. వాటిని ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలన్నారు.

# తెలంగాణలో ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తాం



**హైదరాబాద్ / ఎల్బీ స్టేడియం:** కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టిన తరువాత తెలంగాణలో ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని, రాష్ట్రంలో కాంగ్రెస్,బిఆర్ఎస్,మజ్లిస్ పార్టీల ఏజెండా ఒక్కటేనని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సంచలన ప్రకటన చేశారు. వ్యూహాత్మకంగా మూడు పార్టీలు కలిసే పనిచేస్తున్నాయని, వారి ప్రధాన లక్ష్యం బిజెపి, ప్రధాని మోడీని ఓడించడమేనన్నారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని ఇంపీరియల్ గార్డెన్‌లో జరిగిన బిజెపి సోషల్ మీడియా వారియర్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఐఎం చేతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు కీలుబొమ్మలుగా మారాయని విమర్శించారు. కుటుంబాల చేతిలో ఉన్న ఆ పార్టీలు ఎప్పటికీ ప్రజా శ్రేయస్సు కోరవని కుటుంబాల అభివృద్ధి కోసం ఎంతటి అవినీతికైనా సిద్ధపడుతున్నాయని ఆరోపించారు. త్వరలో సిఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అవినీతి జాబితా పంపిస్తానని ఆ జాబితాపై సమాధానం చెప్పిన తరువాతే కమలం పార్టీపై విమర్శలు చేయాలని చురకలు వేశారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

దేశ ప్రజలంతా మరోసారి మోడీని ప్రధానిగా ఎన్నుకోబోతున్నారని, కేంద్రంలో మరోసారి రానున్నది బిజెపి పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లలో మోడీ సర్కార్ అవినీతిని అంతం చేసిందని, దేశం సురక్షితంగా ఉందంటే దానికి కారణం కేంద్ర ప్రభుత్వమేనని, మోడీ హాయాంలో దేశం అన్ని రంగాల్లో దూసుకపోతుందని వెల్లడించారు.

### అర్హులందరికీ తెల్లరేషన్ కార్డులు ఇస్తాం...

# కేబినెట్ లో కీలక నిర్ణయాలు

హైదరాబాద్: తెల్లరేషన్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్న వారికి కాంగ్రెస్ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. త్వరలోనే అర్హులైనవారందరికీ తెల్లరేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మంగళవారం సచివాలయంలో రాష్ట్రమంత్రి వర్గం సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించింది. అనంతరం మీడియా ద్వారా కేబినేట్ లో తీసుకున్న కీలక నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు వివరించారు. 16 కొత్త కార్పొరేషన్లు, హౌసింగ్ కార్పొరేషన్ పునరుద్ధరణ, మహిళా సంఘాలకు రూ.10లక్షల వరకు బీమా, ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ మహిళా రైతు బజార్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. రాష్ట్రంలో కొత్త తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించినట్లు తెలిపారు. త్వరలోనే అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి



3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. తొలి విడుతలో మొత్తం నాలుగున్న లక్షల ఇళ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు కోసం రూ.22,500కోట్ల నిధులు విడుదల చేశామని తెలిపారు. త్వరలోనే అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. బిసి, ఎస్సి, ఎస్సి కులాలకు కొత్త కార్పొరేషన్లు, డిఎస్సి 2008 అభ్యర్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిదన్నారు.

### దేశం మొత్తం మీద కులగణన,

# ఆర్థిక సర్వేలు

### – రాహుల్ హామీ



**న్యూఢిల్లీ మార్చి, 12 :** కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే దేశం మొత్తం మీద, ముఖ్యంగా గిరిజన ఆధిపత్య నందర్బార్ వంటి ప్రాంతాల్లో కులగణన , ఆర్థిక సర్వేలు చేపడుతుందని, ఇది గొప్ప విప్లవాత్మక ముందడుగుగా రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అలాగే గిరిజనులకు సంబంధించి అటవీ హక్కుల చట్టాన్ని బలోపేతం చేయడమౌతుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హామీలు గుప్పించారు. గుజరాత్ నుంచి మహారాష్ట్ర లోని గిరిజన ఆధిపత్య నందర్బార్ జిల్లా లోకి భారత్ జోడో న్యాయయాత్ర ప్రవేశించిన సందర్భంగా గిరిజనులను ఉద్దేశించి రాహుల్ ప్రసంగించారు. దేశ జనాభాలో గిరిజనులు 8 శాతం వరకు ఉన్నారని, అభివృద్ధిలో సరైన వాటా వారికి దక్కేలా కాంగ్రెస్ పాటుపడుతుందని రాహుల్ హామీ ఇచ్చారు.

### త్రిశూల వ్యూహంతో...

# దూసుకెళ్తున్న సీఎం రేవంత్

**హైదరాబాద్ మార్చి, 12:** రేవంత్‌రెడ్డి అనుకోకుండా ముఖ్యమంత్రి అవలేదు. ప్రతిపక్షంలో బాగా నలిగిన తరువాతనే ఈస్థాయికి వచ్చారు. ప్రతిపక్షాలపై ఎప్పుడు, ఎలా విరుచుకుపడాలో బాగా తెలుసు. అందుకే, బీఆర్ఎస్‌పై ఓ సెపరేట్ స్ట్రాటజీతో వెళ్తున్నారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి దూకుడును కొలవడానికి ఏ పరికరాలు సరిపోవడం లేదు. అంతగా ఎదురుదాడికి దిగుతున్నారు. తనను ఏ విషయంలో టార్గెట్ చేస్తారో తెలిసే.. ముందుగా రియాక్ట్ అవుతు న్నారు. అందులోనూ.. ఒకప్పుడు కేసీఆర్ వాడిన భాషలోనే సమాధానం చెబుతున్నారు. బీఆర్ఎస్-బీజేపీ ఒక్కటేనన్న నినాదం అసెంబ్లీ ఎన్నికల ముందు బాగా వర్కౌట్ అయింది. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రానివ్వబోనన్న సీఎం రేవంత్‌రెడ్డి.. మళ్లీ అదే నినాదాన్ని ఎత్తుకున్నారు. కాకపోతే, ఈసారి మరింత సీరియస్‌గా. కాంగ్రెస్ ప్రభు త్వాన్ని కూల్చే కుట్ర చేస్తున్నారంటూ పదేపదే ప్రస్తావించడం వెనక కారణం అదే. ఇప్పటికిప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాలంటే బీజేపీ సహకారంతోనే సాధ్యం అని నమ్ముతున్నారు రేవంత్‌రెడ్డి. ఇదే



విషయం ప్రజల్లోకి చొచ్చుకెళ్లేలా చేస్తున్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తుందని బీజేపీ, ఈ ప్రభుత్వం ఎన్నాళ్లో ఉండదంటూ బీఆర్ఎస్ కామెంట్స్ చేస్తుండడంతో.. ఈ కామెంట్లనే అస్త్రాలుగా ప్రయోగిస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. నిజానికి ఒకప్పుడు కేసీఆర్ వాడిన అస్త్రమే ఇది. అసలు రేవంత్‌రెడ్డిపై కేసు పెట్టడానికి కారణం అయిందే ఈ అస్త్రం. తన ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి ప్రయత్నం జరిగిందని ఓటుకు నోటు కేసును చాలా బలంగా తీసుకెళ్లారు అప్పట్లో కేసీఆర్. అదే సమయంలో.. తన ప్రభుత్వాన్ని కాపాడుకోడానికే బీఆర్ఎస్‌లో చేరికలను ప్రోత్సహిస్తున్నట్టు ఆనాడు కేసీఆర్ చెప్పారు. ఇప్పుడు సరిగ్గా అదే అస్త్రాన్ని ఉపయోగించుకుంటున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. తమ ప్రభుత్వాన్ని కాపాడుకోడానికి అవసరమైతే గేట్లు తెరుస్తానన్నారు.

### బీజేపీ లబ్ధికోసమే సీఏఏ నోటిఫికేషన్ : ఎమ్మెల్యే కూనంనేని

**హైదరాబాద్ మార్చి, 12 :** ఎన్నికల కమిషనర్ రాజీనామా, ఎలక్టోరల్ బాండ్ చెంప పెట్టు లాంటి సుప్రీం కోర్టు తీర్పు నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ను అమలు చేసేందుకు మోదీ ప్రభుత్వం అకస్మాత్తుగా నోటిఫికేషన్ జారీ చేసిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. సీఏఏ ద్వారా ప్రజలను దైనందిన సమస్యల నుంచి పక్కదారి పట్టించి మత ఆధారంగా భారత లౌకిక సమాజాన్ని విభజించి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధి పొందాలని బీజేపీ భావిస్తోందని ఆరోపించారు. సీఏఏకు వ్యతిరేకంగా గతంలోనే దేశ వ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయని, మైనారిటీలను దేశ ప్రధాన స్రవంతి నుంచి వేరు చేసి, ద్వితీయ శ్రేణులుగా మార్చే ప్రమాదకర ఎత్తుగడ ఇందులో ఇమిడి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న అమిత్‌షా

హైదరాబాద్‌లో నిర్వహించిన బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళన సభలో పాల్గొన్న కేంద్ర మంత్రి అమిత్‌షా నేరుగా అక్కడి నుంచి ఓల్డ్ సిటీ వెళ్లారు. అక్కడ భాగ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమిత్‌షా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలో అమిత్‌షాతో పాటు కిషన్ రెడ్డి, హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవి లత కూడా పాల్గొన్నారు. మాధవి లత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇదిలా ఉంటే అమిత్ షా రాకతో చార్మినార్ పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. భారీ ఎత్తును పోలీసులు మోహరించారు.



### ఇందిరమ్మ ఇండ్లకు...

# రూ.22,500 కోట్లు విడుదల

**హైదరాబాద్ మార్చి, 12 :** రాష్ట్రంలో ఇండ్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ సర్కార్.. ఈ పథకం అమలు కోసం నిధులను విడుదల చేసింది. మంగళవారం సచివాల యంలో రాష్ట్రమంత్రి వర్గం సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించింది. అనంతరం మీడియా ద్వారా కేబినేట్ లో తీసుకున్న కీలక నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు వివరించారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందన్నారు. తొలి విడుతలో మొత్తం నాలుగున్న లక్షల ఇళ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు కోసం రూ.22,500 కోట్ల నిధులు విడుదల చేశామని తెలిపారు. త్వరలోనే అర్హులం దరికీ తెల్ల రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు.





బిసి, ఎస్సి, ఎస్సి కులాలకు కొత్త కార్పొరేషన్లు, డిఎస్సి 2008 అభ్యర్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు జస్టిస్ పినాకిని చంద్రఘోష్ నేతృత్వంలో కమిటి ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. అలాగే, యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్ అక్రమాలపై విచారణకు రిటైర్డ్ జడ్జీ నరసింహారెడ్డితో కమిటీ ఏర్పాటు. వంద రోజుల్లో విచారణను పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మరో రెండు రోజుల్లో రైతు బంధు వేస్తామని మంత్రులు స్పష్టం చేశారు.

## సంపాదకీయం

# రెండేళ్లలో 1.53 లక్షల ఇళ్లు ధ్వంసం


భారత దేశంలో బలవంతంగా ఇళ్ళను ఖాళీ చేయించడం పెరిగిపోతోంది. న్యాయస్థానాల ఆదేశాలతో 2022, 2023 సంవత్సరాల్లో ప్రభుత్వాధికారులు ఇళ్ళను ఖాళీ చేయించే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 7.4 లక్షల మంది ప్రజలను వారివారి ఇళ్ళనుంచి బలవంతంగా ఖాళీ చేయించారు. స్థానిక అధికారులు, రాష్ట్ర స్థాయి, కేంద్ర స్థాయి అధికారులు 2023, 2024 సంవత్సరాల్లో ఈ చర్యలకు పూనుకున్నారు. ఈ రెండేళ్ళలో దేశ వ్యాప్తంగా ప్రభుత్వాధికారులు 1.53 లక్షల ఇళ్ళను ధ్వంసం చేసినట్టు 'హౌసింగ్ అండ్ ల్యాండ్ రైట్ నెట్ వర్క్' (హెచ్ఎల్ఆర్ఎన్) అనే సంస్థ తన నివేదికలో వెల్లడించింది. 'హౌసింగ్ అండ్ ల్యాండ్ రైట్ నెట్ వర్క్' అనే సంస్థ 23 రాష్ట్రాల్లో, నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రాథమిక స్థాయి, ద్వితీయ స్థాయిలో సేకరించిన సమాచారం మేరకు ఈ వివరాలను నమోదు చేసింది. ప్రజలను వారి వారి ఇళ్ళ నుంచి ఖాళీ చేయించి మరొక ప్రాంతానికి తరలించిన వాస్తవ లెక్కలు వీరు ప్రకటించిన లెక్కల కంటే చాలా ఎక్కువగా ఉంటాయి. జాతీయ, అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాల ప్రకారం 'బలవంతంగా ఇళ్ళ ను ఖాళీ చేయించిన దాదాపు అన్ని కేసుల్లో ఏ ఒక్కదాంట్లో కూడా నిబంధనలను పాటించలేదు' అని 'హౌసింగ్ అండ్ ల్యాండ్ రైట్ నెట్ వర్క్' ఆరోపించింది. 'ఇళ్ళను విధ్వంసం చేసిన అనేక సంఘటనల్లో, గతంలో జరిగిన సంఘటనలకంటే మరింత తీవ్రంగా, మరింత క్రూరం గా సాగించారు' అని ఆ నివేదిక తెలిపింది. 'భారత దేశంలో బలవంతంగా ఇళ్ళను ఖాళీ చేయించడం 2022, 2023' అనే ఈ నివేదిక ప్రకారం, న్యాయస్థానాల ఆదేశాలననుసరించి అధికారులు బలవంతంగా ఖాళీచేయించే ఇళ్ళ సంఖ్య విపరీతంగా పెరిగింది. ఆర్థిక, రాజకీయ, సామాజిక హక్కులపైన ఐక్యరాజ్యసమితి కమిటీ సాధారణ వ్యాఖ్య 7 (1997) ప్రకారం 'బలవంతంగా ఖాళీ చేయించడం' అన్న పదాన్ని 'హౌసింగ్ అండ్ ల్యాండ్ రైట్ నెట్ వర్క్' ఉపయోగించింది. తగిన చట్టపరమైన, ఇతర భద్రతాపరమైన పద్ధతులు లేకుండా, సంబంధిత వ్యక్తి అభిప్రాయానికి భిన్నంగా, అతని ఇంటిని తాత్కాలికంగా కానీ, శాశ్వతంగా కానీ తొలగించడం' అన్నఅర్థంతో 'బలవంతంగా తొలగించడం' అన్నపదాన్ని వాడారు. న్యాయస్థానాల ఆదేశానుసారం 2022లో, 2023లో మూడు లక్షల ప్రజలు నిరాశ్రయులయ్యారని 'హౌసింగ్ అండ్ ల్యాండ్ రైట్ నెట్వర్క్' తెలిపింది. న్యాయస్థానాల ఆదేశాల మేరకు 2022లో 33, 360 మందిని, 2024లో 2.6 లక్షల మందిని వారివారి ఇళ్ళ నుంచి ఖాళీ చేయించారు. గతంలో నివాస హక్కులను ఉల్లంఘించినప్పుడు న్యాయస్థానాలు నిబంధనలను నిర్మాణాత్మకంగా అన్వయిస్తూ వ్యాఖ్యానించేవి. సుప్రీం కోర్టు కానీ, అనేక రాష్ట్రాల హైకోర్టులు కానీ, మనిషి జీవితంలో గృహ హక్కును, నివాస హక్కును ప్రాథమిక హక్కులలో అంతర్లీనమైన భాగంగా భావించేవారని 'హౌసింగ్ అండ్ ల్యాండ్ రైట్ నెట్వర్క్' తెలిపింది. 'అధికారులు ఎవరినైనా సరే ఇంటి నుంచి బలవంతంగా ఖాళీ చేయించాలనుకున్నప్పుడు, ఒక సర్వే నిర్వహించి వారికి ముందు పునరావాసం కల్పించాలి' అని వి. సుధామా సింగ్కు, ఢిల్లీ గవర్నర్కు (2010), కేంద్ర ప్రభుత్వానికి చెందిన అజయ్ మాకెన్(2019) మధ్య జరిగిన కేసులో ఉన్నత న్యాయస్థానం స్పష్టంగా పేర్కొంది. 'హౌసింగ్ అండ్ ల్యాండ్ రైట్ నెట్వర్క్' నివేదిక ప్రకారం ఇళ్ళను ఖాళీచేయించేటప్పుడు, ముఖ్యంగా ఢిల్లీలో ఇటీవల న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల్లో పైనపేర్కొన్న ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను పట్టించుకున్న దాఖలాలు లేవు. 'హౌసింగ్ అండ్ ల్యాండ్ రైట్ నెట్వర్క్' నివేదిక ప్రకారం 2022లో దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇళ్ళ ధ్వంసం సంఘటనలు 178 వరకు ఉన్నాయి. ఈ సంఘటనల్లో 46,371 ఇళ్ళను ధ్వంసం చేయడం వల్ల 2.3లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఈ సంఘటనలు 2023లో బాగా పెరిగిపోయాయి. ఫలితంగా 146 ఇళ్ళ విధ్వంసం సంఘటనల్లో 10 లక్షల, ఏడు వేల, 499 ఇళ్ళు ధ్వంసం కాగా, 5 లక్షల పదిహేను వేల మంది నిరాశ్రయులయ్యారు. గడిచిన ఏడేళ్ళకుగాను, 2023వ సంవత్సరంలోనే ఈ సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. హౌసింగ్ అండ్ ల్యాండ్ రైట్ నెట్వర్క్' నివేదిక ప్రకారం 2023లో రోజుకు 294 ఇళ్ళు ధ్వంసం చేస్తుండగా, గంటకు 58 మందిని ఖాళీ చేయించారని వెల్లడైంది. అదే 2022లో రోజుకు 129 ఇళ్ళను ధ్వంసం చేస్తుండగా, గంటకు 25 మందిని ఇళ్ళనుంచి ఖాళీ చేయించారు. అదే 2017 నుంచి 2023 వరకు పది లక్షల 68 వేల మందిని వారి వారి ఇళ్లనుంచి ఖాళీ చేయించగా, 17 మిలియన్ల ప్రజలు స్థానభ్రంశానికి, బెదిరింపులకు గురయ్యారని 'హౌసింగ్ అండ్ ల్యాండ్ రైట్ నెట్వర్క్' నివేదిక తెలిపింది. ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిన ఈ గృహ విధ్వంసాలవల్ల ఢిల్లీలోని తుగ్లకాబాద్, అహ్మదాబాద్లోని రామ్పిర్నో టెక్రో, నయాఘాట్, అయోధ్యలోని నయాఘాట్లలో ప్రజలు పెద్ద ఎత్తున నష్టపోయారు. బలవంతంగా ఇళ్ళను ఖాళీ చేయించడం వల్ల గుర్గావ్, ఢిల్లీ, అహ్మదాబాద్, అయోధ్య, సూరత్, నవీముంబై వంటి మహానగరాల్లో, చిన్న నగరాల్లో, పట్టణాల్లో, గ్రామాల్లో ప్రజలు పెద్దఎత్తున నష్టపోయారు. మురికి వాడల తొలగింపు, భూమిని స్వాధీనం చేసుకోవడం, నగర సుందరీకరణ పేరుతో 59%, అంతకంటే ఎక్కువ మందిని ఖాళీ చేయించారని 'హౌసింగ్ అండ్ ల్యాండ్ రైట్ నెట్వర్క్' పేర్కొంది. ఈ విధంగా 2023లో 2.9 లక్షల మందిని ఖాళీ చేయించగా, 2022లో 1.43 లక్షల మందిని ఖాళీ చేయించారు. ఇళ్ళను ఖాళీ చేయించిన సంఘటనల్లో చాలా మటుకు అధికారులు చేపట్టిన పద్ధతులు ప్రజలను కష్టాల పాలు చేసే విధంగా, శిక్షించే విధంగా ఉన్నాయి. మధ్యప్రదేశ్లోని ఖర్గోన్, ఉత్తర్ప్రదేశ్లోని ప్రయాగ్రాజ్, సహరన్పూర్, హర్యానాలోని 'నూ' ఢిల్లీలోని జహంగీర్పుర్ ఇందుకు చక్కని ఉదాహరణలుగా మిగిలాయి. ఇళ్లను ఖాళీ చేయించడంలో గడిచిన రెండేళ్ళలో దేశ రాజధాని ఢిల్లీ రికార్డు సృష్టించింది. ఒక్క 2023లోనే 2.8 లక్షల మందిని ఖాళీ చేయించారు. ఇళ్ళు ఖాళీ చేయించిన వారికి పునరావాసం కల్పించకపోవడమనేది ఒక పెద్ద ఆందోళన కలిగించే విషయం. 'హౌసింగ్ అండ్ ల్యాండ్ రైట్ నెట్వర్క్' ప్రకారం 2022, 2023 సంవత్సరాల్లో బలవంతంగా ఇళ్ళను ఖాళీ చేయించిన 324 సంఘటనల్లో కేవలం 122 కేసుల్లో మాత్రమే వారి సమస్యను పరిష్కరించారు. వీటిలో కూడా దెబ్బతిన్న స్థలాల్లో కేవలం 25కు మాత్రమే, అంటే 20.5 శాతం స్థలాల్లో వారికి మాత్రమే ప్రభుత్వం ప్రత్యామ్నాయ నివాసాలు ఏర్పాటు చేయడానికి, పునః పరిష్కరించడానికి సిద్ధపడింది.



# శామీర్ పేట రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం



**శామీర్ పేట, (గరుడ వార్త) :** శామీర్ పేట రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం జరిగింది. మంగళవారం మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శామీర్ పేట కు చెందిన కీ. శే. గుల్యగారి లక్ష్మి- కీ. శే. వెంకట స్వామి గౌడ్, కీ. శే. దుర్గం నరసింహ గౌడ్ జ్ఞాపకార్థం గుల్యగారి ఆంజనేయులు గౌడ్- సక్కుబాయి దంపతులు వారి కుటుంబ సభ్యులు, వుస్కె లక్ష్మి- దామోదర్ దంపతులు, బత్తిని కృష్ణ గౌడ్- ఊర్మిళ దంపతులు, బండి వెంకటేష్ గౌడ్- రవళి దంపతులు, బండి మిన్ని గౌడ్ కుటుంబ సభ్యులు, గ్యారల శ్రీకాంత్ గౌడ్- వరలక్ష్మి దంపతులు, బత్తిని నంద స్వామి గౌడ్- మంజుల దంపతులు, యాదాద్రి భువనగిరికి చెందిన నీలం సాత్విక గౌడ్, అలియాబాద్ కు చెందిన ఎగుమామిడి రజనీకాంత్ రెడ్డి- మానస దంపతులు, అల్వాల్ కు చెందిన కూతురు నరేష్- అంజలి దంపతులు, పశ్చిమగోదావరి వాస్తవ్యులు వర్ధినేడి రంగయ్య- లక్ష్మి దంపతుల సహకారంతో అలాగే ఆలయ కమిటీ తరఫున అన్నదానం చేశారు. ఉమ్మడి శామీర్ పేట మండలం కు చెందిన భక్తులు, రాజీవ్ రహదారిపై వెళ్లే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.




అమరావతి: తెనాలికి చెందిన గీతాంజలి మృతి చెందిన ఘటనపై అధికార వైసీపీ, విపక్ష టీడీపీ మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధం జరుగుతోంది. సీఎం జగన్ వల్ల తనకు మేలు జరిగిందని గీతాంజలి చెప్పడంతో ఆమెను విపక్షాలు టార్గెట్ చేశాయని, ట్రోలింగ్ భరించలేక ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని వైసీపీ ఆరోపిస్తోంది. అందుకు బదులుగా టీడీపీ ఓ వీడియో ను నేడు విడుదల చేసింది . ఘటన స్థలం వద్ద కొందరి వాయిస్ లతో కూడిన ఆ వీడియోలో... "ఆమెను ఇద్దరు తోసేశారంట" అని ఓ వ్యక్తి చెప్పడం గమనించవచ్చు. తాజాగా ఈ అంశంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. ప్రతి ఎన్నికల ముందు నరబలి జరగాల్సిందేనంటూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. అసలు, సైకో జగన్ పార్టీ వైసీపీ పుట్టిందే తండ్రి శవం దగ్గర అంటూ లోకేశ్ విమర్శించారు. బాబాయ్ బలితో 2019లో ఓట్లు దండుకుంది అని, ఇప్పుడు ఎందుకోసం గీతాంజలిని బలి తీసుకుందో? అని సందేహం వెలిబుచ్చారు. ఇంకా ఈ బలి జాబితాలో ఎందరు ఉన్నారో? అని ఆందోళన వ్యక్తం చేశారు.


"వైఎస్సార్ మరణంతో వైసీపీ పుట్టింది. గత ఎన్నికల వేళ బాబాయ్ శవంతో ఓట్లు పొందింది. వైసీపీ తుడిచిపెట్టుకుపోవడం ఖాయమైన ప్రస్తుత దశలో ఓ మహిళ శవంతో వికృత రాజకీయాలు ఆరంభించింది. గీతాంజలి తో బలవంతంగా వీడియో రూపంలో అబద్ధాలు చెప్పించారు. ఆమె 7వ తేదీన ప్రమాదానికి గురైందో, ఆత్మహత్యాయత్నం చేసిందో తెలియదు కానీ%ౄ% తీవ్రంగా గాయపడితే మెరుగైన చికిత్స అందించే ప్రయత్నం కూడా చేయలేదు ఈ వైసీపీ సైకోలు. ఆమె నాలుగు రోజులుగా మృత్యువుతో పోరాడితే వైసీపీ సైకోలు అటువైపు కూడా చూడలేదు. చనిపోయిన తర్వాత మాత్రం మృతదేహంతో మోసపూరిత రాజకీయాలు చేస్తున్నారు. గీతాంజలితో వైసీపీలోని పిల్ల సజ్జల గ్యాంగ్ చెప్పించిన అబద్ధాలను ఖండిస్తూ, టీడీపీ అభిమానులు ఆధారాలతో సహా 10వ తేదీన ప్రశ్నించారు. ఇవన్నీ చూస్తుంటే... బాబాయ్ గొడ్డలిపోటును గుండెపోటుగా ప్రచారం చేసిన గ్యాంగ్... ఈ మరణాలన్నీ తమ వికృత రాజకీయాలకు వాడుకుంటున్నట్టు చాలా స్పష్టంగా అర్థమవుతోంది" అంటూ నారా లోకేశ్ ట్వీట్ చేశారు.

## నూతన శామీర్ పేట ఇన్స్పెక్టర్ శ్రీనాథ్కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**శామీర్ పేట, (గరుడ వార్త) :** శామీర్ పేట పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్గా నూతనంగా బదిలీపై విచ్చేసిన ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ జిల్లా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ ను మర్యదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పారు. మూడుచింతలపల్లి మండల నాయకులు వెంకటేష్, గుర్రం బస్వా రెడ్డి, మార్యల వీరేశంగుప్త, కటికేల వైద్య నాథ్ లు ఇన్స్పెక్టర్కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అప్పుడు.. ఇప్పుడు ఒకటే మాట.. ప్రధాని మోదీ 26 ఏళ్ల నాటి కల 'మేకిన్ ఇండియా'.. ఇదిగో సాక్ష్యం..



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం రాజస్థాన్ పర్యటిస్తున్నారు. రాజస్థాన్లోని పోఖ్రాన్లో 'భారత్ శక్తి' ప్రదర్శనను వీక్షించారు. జైసల్మేర్లోని పోఖ్రాన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్లో త్రివిధ దళాల స్వదేశీ ఆయుధాల శక్తి ప్రదర్శనను ఆయన చూశారు.

ఈ ప్రదర్శన స్వదేశీ ఆయుధాల మందుగుండు శక్తిని, త్రివిధ దళాల కార్యాచరణ సంసిద్ధతను ప్రదర్శిస్తోంది. 30కి పైగా దేశాల ప్రతినిధులతో ప్రధాని మోదీ ఈ లైవ్ ఫైర్ను ఆస్వాదించారు. అయితే మోడీ గతంలో చెప్పినట్లుగానే మేక్ ఇన్ ఇండియాను చూసి చూపించారు.

'భారత్ శక్తి' ప్రదర్శన, ట్రై-సర్వీస్ ఫైరింగ్, ప్రదర్శనను చూసేందుకు ఈ రోజు పోఖ్రాన్ను సందర్శించారు. అయితే నేడు రక్షణ రంగంలో భారతదేశం ఆత్మనిర్భరలో పురోగతి సాధించడం మనమందరం చూస్తున్నాము. కానీ 26 సంవత్సరాల క్రితం కూడా ప్రధాన నరేంద్ర మోడీ పోఖ్రాన్ను సందర్శించి విజన్, మిషన్ గురించి స్పష్టంగా తెలియజేశారు. ఆ సమయంలో 100% మేక్ ఇన్ ఇండియా సాధించనున్నట్లు చెప్పారు. అయితే ప్రధాన నరేంద్ర మోడీ అప్పుడు.. ఇప్పుడు ఒకటే మాటపై ఉన్నారు. మేక్ ఇన్ ఇండియా కల గురించి 26 ఏళ్ల కిందటే మాట్లాడారు. అనుకున్నది సాధించారు.

అయితే 1998లో పోఖ్రాన్లో భారతదేశం విజయవంతమైన అణు పరీక్షను పురస్కరించుకుని బీజేపీ కార్యకర్తగా నరేంద్ర మోడీ చేసిన ప్రసంగం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఎలాగైనా మేక్ ఇన్ ఇండియాను సాధిస్తామని చెప్పగా, ఇప్పుడు ఆ కల సాకరమైందనే చెప్పాలి. ఇందులో కార్యక్రమంలో పాల్గొన్న భారతీయులు, శాస్త్రవేత్తలు దేశంలో ఎలా విద్యావంతులు అవుతారో స్పష్టంగా చెప్పారు. వారిలో ఒకరైన ఏపీజే అబ్దుల్ కలాం ఇంగ్లీషుతో పాటు తమిళ మాధ్యమంలో కూడా చదువుకున్నారు అంటూ ఆనాడే మేక్ ఇన్ ఇండియా గురించి ప్రస్తావించారు. 1998లో విజయవంతమైన పోఖ్రాన్ పరీక్షలకు దారితీసిన శాస్త్రవేత్తలకు, వారి ప్రయత్నాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

# శ్రీరాముడి వారసుడే.. మా ప్రధాని అభ్యర్థి: బండి సంజయ్

హైదరాబాద్ / ఎల్బీ స్టేడియం: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. శ్రీరాముడి వారుసుడని బిజెపి ఎంపి బండి సంజయ్ అన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు ఆయోధ్యలో రామమందిరం నిర్మించారని చెప్పారు. 70ఏళ్లలో కాంగ్రెస్ చేయలేని పనిని ప్రధాని మోదీ చేసి చూపించారన్నారు. హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర పర్యటనలో భాగంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో బిజెపి సభ నిర్వహించింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. ఆ శ్రీరాముడి వారసుడే మా ప్రధాని అభ్యర్థి అని అన్నారు. కాని, కాంగ్రెస్ పార్టీ ప్రధాని అభ్యర్థి ఎవరో ఇప్పటికీ చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. తెలంగాణ వంద రోజులు దాటిన తర్వాత కాంగ్రెస్ సర్కార్ కు చుక్కలు కనిపిస్తాయని వార్నింగ్ ఇచ్చారు. రేషన్ కార్డు నిబంధన పెట్టి లక్షల మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ సర్కార్ కోత పెట్టిందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ గురించి మాట్లాడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# సంగీత సాధనలో తాపసి....



కర్ణాటక సంగీతం అనగానే మనకు వెంటనే స్ఫురణకు వచ్చే పేర్లు అన్నమయ్య, క్షేత్రయ్య, రామదాసు, త్యాగయ్య తదితరులు. శాస్త్రీయ కర్ణాటక సంగీతం నేటికీ సంప్రదాయ రీతిలో కొన సాగుతున్న దంటే ఇలాంటి కారణ జన్ములైన సంగీతజ్ఞులు తమ సర్వస్వాన్నీ సంగీతానికి ధారపోసిన ఫలితమే. అయితే నిరాడంబరంగా, నిశ్శబ్దంగా, నిర్విరామంగా సంగీతానికి తొంభయ్యేళ్ళకి పైగా కృషి చేసిన ఒక గొప్ప సంగీత విద్వాంసుని సేవల గురించి చాలామందికి తెలియక పోవచ్చు. శత వత్సర జీవన యానంలో సంగీతమే ప్రపంచంగా జీవించిన సంగీత తపస్వి ఆయన. వృత్తి రీత్యా వైద్యుడేయినా, సంగీతజ్ఞుడినని చెప్పుకోవడానికే ఇష్టపడిన అరుదైన వ్యక్తిత్వం ఆయనకే సొంతం. ఆయన కేవలం గాయకుడే కాదు, కేవలం వైణికుడే కాదు. సంగీత శాస్త్రాన్ని ఆసాంతం అవగాహన చేసుకున్న వాగ్గేయకారుడు కూడా. వందలాది వాగ్గేయకారుల కృతులకు స్వరరచన చేసి ఒక చోట పుస్తకంగా అచ్చు వేయడానికి తన జీవితకాలాన్ని వెచ్చించిన కళా పిపాసి, సిద్ధి పొందిన తాపసి ఆయన. నూకల చిన సత్యనారాయణ, నేదునూరి కృష్ణమూర్తి, శ్రీరంగం గోపాలరత్నం, మల్లాది సూరిబాబు, నేతి శ్రీరామశర్మ, ఓలేటి వేంకటేశ్వర్లు, సినీ నేపథ్య గాయని ఎస్. జానకి, ఎందరో లబ్ధ ప్రతిష్టులైన గాయకులకు సంగీతం నేర్పి, గురువులకే గురువుని పేరు ప్రఖ్యాతులు గడించిన సంగీత కళా నిధి ఆయన. ఆయనే డాక్టర్ శ్రీపాద పినాక పాణి. ఈ శతాబ్దపు అద్భుత సంగీత విద్వాంసుడు, మధుర గాయకుడు, సంగీత కళానిధి, పద్మ భూషణ్ డాక్టర్ శ్రీపాద పినాకపాణి. సంగీత కళాభివృద్ధికి విశిష్ట కృషిచేసి, భావి తరాలకు అందించాలన్న కుతూహలంతో అనేక సంగీత రచనలు చేసి, తన శిష్య, ప్రశిష్యులకు సంగీతంలోని మెళకువలు నేర్పించిన సంగీత శాస్త్ర విశారదుడు. నిరంతర పరిశ్రమతో, సంక్లిష్టమైన, విషయాలను సమన్వయించి నిశితంగా పరిశీలించి, విశ్లేషించి రాగ యుక్తంగా శిష్యులకు నేర్పేవారు. ఒకవైపు రోగాలను, మరోవైపు రాగాలను సరిచేసిన సవ్యసాచి డాక్టర్ శ్రీపాద పినాక పాణి (ఆగష్టు 3, 1913 – మార్చి 11, 2013) వైద్య, సంగీత రంగాలలో నిష్ణాతులు. శాస్త్రీయ సంగీతం తెలుగునేలపై అంతంత మాత్రంగా ఆదరణ ఉన్నరోజులు. నాటక పద్యాలలోనో, హరికథలలోనో తప్ప శాస్త్రీయ సంగీతం అంతగా వినబడని ఆ రోజులలో, తమిళ నాట లాగే శాస్త్రీయ సంగీతం తెలుగునాట వర్ధిల్లాలని నిరంతరం తపన పడ్డారు. శాస్త్రీయ సంగీత వైభవాన్ని ఆకాంక్షించారు. ఆ దిశగా ఎందరో సంగీత శిఖామణులను తెలుగు వారికి అందచేశారు. శ్రీపాద పినాక పాణి శ్రీకాకుళం జిల్లా ప్రియాగ్రహారంలో 1913, ఆగష్టు 3 వ తేదిన కామేశ్వరరావు, జోగమ్మ దంపతులకు జన్మించారు. రాజమండ్రికి చెందిన లక్ష్మణరావు గారి వద్ద తొలి సంగీత పాఠాలకు శ్రీకారం చుట్టారు. 1939వ సంవత్సరంలో విశాఖపట్నం ఆంధ్ర వైద్య కళాశాల నుండి ఎం.బి.బి.ఎస్. పట్టా తీసుకున్నారు. 1945వ సంవత్సరంలో జనరల్ మెడిసన్ ఎం.డి. పూర్తి చేసారు. తర్వాత రాజమండ్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా ప్రభుత్వ సర్వీసులో చేరారు. 1951 నుండి 1954 వరకు విశాఖలో వైద్య కళాశాలలో సివిల్ సర్జన్ గా పనిచేసారు. 1957లో కర్నూలు వైద్య కళాశాలకు బదిలీ అయి, అక్కడే కళాశాల ప్రిన్సిపాల్ గా, సూపరింటెండ్ గా పనిచేసి 1968 లో పదవీ విరమణ చేసారు. కర్నూలులో స్థిర పడ్డారు. సంగీతం వింటూనే నొటేషన్స్ రాయగల నైపుణ్యం ఆయనకు దేవుడిచ్చిన వరం. పదవీ విరమణానంతరం, త్యాగరాజాది వాగ్గేయకారుల రచనలు, గీతాలు, స్వరజతులు, స్వరపల్లవులు, తాన పద వర్ణములు, కృతులు, జావళీలు మొదలైన సంగీత రచనలు ఏరి కూర్చి, పుస్తక రచనకు శ్రీ కారం చుట్టారు. సంగీత సౌరభం పేరుతో తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురించిన నాలుగు సంపుటాలలో శ్రీపాద స్వర పరచిన అన్నమాచార్య కృతులు 108, త్యాగరాజాది వాగ్గేయ కారుల కృతులు 607, ముత్తు స్వామి దీక్షితుల కృతులు 173, పదములు 44, జావళీలు 40, తానవర్ణములు 56, తిల్లనాలు 10, మొత్తం 1088 సంగీత అంశాలు ఉన్నాయి. పాణినీయం, ప్రపత్తి, స్వరరామమ్, అభ్యాసమ్, నా సంగీత యాత్ర పుస్తకాలు ఆయన విరచితాలు. సంగీతకళా శిఖామణి, సప్తగిరి సంగీత విద్వాన్ మణి, సంగీత కళానిధి, గానకళా సాగర, కళా ప్రపూర్ణ ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీ పురస్కారం, సంగీత నాటక అకాడమీ పురస్కారాలు అందుకొన్నారు. ఆయన సంగీతాన్ని కేంద్రనాటక అకాడమీ రికార్డ్ చేసి ఆర్కైవ్స్ లో పొందు పరచింది. 1977 లో సంగీత నాటక అకాడమీ అవార్డు, 1978 లో ఆంధ్ర విశ్వ విద్యాలయంచే కళాప్రపూర్ణ బిరుదు, 1984 లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ బిరుదుతో సత్కరించింది. 2011 లో సంగీత నాటక అకాడమీ ఠాగూర్ ఫెలో గౌరవాన్ని పొందారు. 2012, ఆగష్టు 3 న తన 99 వ జన్మదినాన తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే "జ్ఞాన విద్యా వారధి" బిరుదు పొందడం జరిగింది. అనేకమంది వాగ్గేయకారులు రచించిన పాటలకు స్వరాలతో, అనుస్వర, గమక సహితంగా స్వరరచన చేసి పినాకపాణి సంగీత సౌరభంలో పొందు పరిచారు. సంగీత సౌరభం అనే పుస్తకంలో అన్నమయ్య కీర్తనలూ, క్షేత్రయ్య పదాలూ, జావళీలూ, వర్ణాలూ ఇలా దాదాపు రెండు వేలకు పైగా పాటలకు స్వర రచన అందించారు. స్వతహాగా వైద్యులు కావడం వలన రోగానికి కారణం వెతికినట్లే, సంగీతం ఎలా నేర్పాలి, ఎలా నేర్పితే సులభతరం అవుతుంది అనే విషయాలపై లోతుగా అధ్యయనం చేసి గ్రంథస్థం చేశారు. సంగీతాభిమానుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయారు.

## ప్రయాణికుల సేవలో వందేభారత్!



హైదరాబాద్: దక్షిణ మధ్య రైల్వే విభాగంలో మంగళవారం మరో రెండు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు పట్టాలెక్కాయి. సికింద్రాబాద్–విశాఖ మధ్య ఇప్పటికే ఈ రైలు నడుస్తుండగా.. మంగళవారం నుంచి మరొకటి అందుబాటులోకి వచ్చింది. అలాగే విశాఖ నుంచి పూరికి వెళ్లే వందేభారత్ తో పాటు ఈ రైల్వే పరిధిలోని కొన్ని స్టేషన్లను కలుపుతూ కలబురగి–బెంగళూరు మార్గంలో కొత్త ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రధాని మోదీ మంగళవారం పచ్చజెండా ఊపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి మోదీ మొత్తం 10 వందేభారత్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. దీంతో దేశంలో మొత్తం ఈ రైళ్ల సంఖ్య 50 దాటడం విశేషం.

**85వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు..**

ఇదే సందర్భంగా రూ. 85వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు/ప్రారంభోత్సవాలు చేశారు. వీటిలో కొన్నింటిని జాతికి అంకితం చేశారు. దక్షిణమధ్య రైల్వే పరిధిలో 9 పీఎం గతిశక్తి కార్గో టెర్మినళ్లు, 11 గూడ్స్ షెడ్లు, రెండు జన ఔషధి కేంద్రాలు, 3 రైల్వే కోచ్ రెస్టారెంట్లను ప్రధాని నేడు ప్రారంభించి జాతికి అంకితం చేశారు. కొల్లం–తిరుపతి మెయిల్ ఎక్స్‌ప్రెస్, పలు మార్గాల్లో రెండో లైను, మూడో లైను, గేజు మార్పిడి, బైపాస్ లైన్లను ప్రారంభించారు.


**51కి చేరిన వందేభారత్‌లు..**

సికింద్రాబాద్–విశాఖ, కలబురగి–బెంగళూరుతో పాటు లఖ్‌నవూ–దేహ్రాదూన్, పట్నా–లఖ్‌నవూ, న్యూ జల్‌పాయ్‌గుడి–పట్నా, పూరి–విశాఖపట్నం, రాంచీ–వారణాసి, ఖజురహో–దిల్లీ, అహ్మదాబాద్–ముంబయి, మైసూరు–చెన్నై మార్గాల్లో మొత్తం 10 రైళ్లను ప్రధాని నేడు ప్రారంభించారు. దీంతో దేశంలో మొత్తం వందేభారత్‌ల సంఖ్య 51కి చేరింది. ఇవి 45 మార్గాల్లో పరుగులు తీస్తున్నాయి. అత్యధికంగా దిల్లీ గమ్యస్థానానికి దేశంలోని పలు ప్రాంతాల నుంచి పది వందేభారత్‌లు అందుబాటులో ఉన్నాయి.

**మోదీ పాలనలో రైల్వేలలో గణనీయమైన అభివృద్ధి: కిషన్ రెడ్డి**

పదేళ్లలో దేశంలో రైల్వే గణనీయమైన అభివృద్ధి సాధించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తెలుగు రాష్ట్రాల పట్ల మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని అర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లను ప్రవేశపెట్టారని కొనియాడారు. అహ్మదాబాద్ నుంచి ప్రధాని నరేంద్ర మోదీ సికింద్రాబాద్ –విశాఖ మార్గంలో రెండో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో కిషన్ రెడ్డి, వర్చువల్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ.. ఇవాళ మరో ఎక్స్‌ప్రెస్‌ను మోదీ ప్రారంభించడం సంతోషకరమన్నారు. చర్లపల్లి టెర్మినల్ పనులు 90 శాతం పూర్తయ్యాయని.. మరికొద్ది రోజుల్లోనే ప్రారంభిస్తామని చెప్పారు.

## త్రిమూర్తుల సాక్ష్యం పోఖ్రాన్ : ప్రధాని మోడీ




పోఖ్రాన్ : భారత దేశ ఆత్మనిర్భరత, విశ్వాసం, ఆత్మగౌరవం ఈ త్రిమూర్తుల సాక్షం పోఖ్రాన్ అని ప్రధాని నరేంద్రమోడీ అభివర్ణించారు. రాజస్థాన్ లోని జైసల్మేర్ నగరానికి 100 కిమీ దూరంలో పోఖ్రాన్ వద్ద 50 నిమిషాల పాటు సాహసోపేతమైన త్రివిధ దళాల విన్యాసాల సందర్భంగా ప్రధాని మోడీ ప్రసగించారు. భారత శక్తి విన్యాసాల సందర్భంగా గాలిలో విమానాల గర్జన, నేలపై సైనికుల శౌర్యప్రదర్శన, నయాభారత్‌కు ఆహ్వానం పలుకుతున్నాయని అభివర్ణించారు. గతంలో పోఖ్రాన్ వద్దనే అణుపరీక్ష జరిగిందని గుర్తు చేశారు. సమకాలీన, భవిష్యత్ సవాళ్లను స్వదేశీ పరిష్కారాలతో అధిగమించడానికి భారత్ సిద్ధంగా ఉందనడానికి ఇది స్పష్టమైన సంకేతంగా ప్రధాని పేర్కొన్నారు. ప్రపంచ వేదికపై భారత శక్తి ఉన్నతస్థాయిలో స్థితిస్థాపకత, ఆవిష్కరణలు, దేశ రక్షణ సామర్థ్యాలను ప్రదర్శించగలదని వివరించారు. భారీ ఎత్తున త్రివిధ దళాల విన్యాసాలను ప్రదర్శించడం ఇదే మొదటిసారి. ఎల్‌సిఎ తేజస్, ఎఎల్‌హెచ్ ఎంకె 4 యుద్ధ విమానాలు గగనవీధుల్లో విహరిస్తూ విన్యాసాల హోరెత్తించగా, ప్రధాన యుద్ధ శకటాలు అర్జున్, కె9 వజ్ర, ధనుష్, సారంగ్ సాయుధ వ్యవస్థలు నేలపై కాల్పులతో ఘోషిల్లాయి. ఈ విన్యాసాల ప్రదర్శన కార్యక్రమంలో దేశ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా పాల్గొన్నారు.

## ఉపాధి కల్పనే ప్రభుత్వ బాధ్యత




2023–24 లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 2019–20లో నమోదైన దానికంటే 18% అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నప్పటికీ, గత ఐదు సంవత్సరాల కాలంలో ఉద్యోగ, ఉపాధి కల్పనలో వృద్ధి లేదని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఏకానమీ అనే సంస్థ తెలిపింది. విద్యావంతుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతున్నా ఉపాధి, ఉద్యోగాలు కల్పించనందువల్ల దేశంలో నిరుద్యోగుల రేటు పెరిగిపోతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల వేళ నిరుద్యోగుల ఓట్లు దండుకోవడానికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీల వల విసిరి అధికార పీఠాన్ని అధిరోహించాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత పదేళ్ల పాలనలో ఆ ప్రక్రియను చిత్తశుద్ధితో చేపట్టకుండా కల్లిబొల్లి మాటలతో, అనేక లోపభూయిష్ట విధానాలతో నిర్లక్ష్యం చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడినారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో నిరుద్యోగుల పరిస్థితి ఇంతలా దిగజారడం ఇదే ప్రథమం. కరోనా సమయంలో ఉద్యోగ, ఉపాధులు కోల్పోయిన వారిలో సగం మందికి నేటికీ సరైన అవకాశాలు లభించలేదు. వందమంది పని 50 మంది చేస్తున్నారు! నిరుద్యోగుల పరిస్థితి ఇంత దారుణంగా ఉండడానికి మరో కారణం నయా సరళీకరణ విధానాల కారణంగా ఏర్పడిన పరిస్థితులతో ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వాల పెత్తనం తగ్గడం, పెట్టుబడిదారీ, ప్రైవేటీకరణ పెరగడంతో ఉద్యోగ కల్పనలో వృద్ధి సగానికి సగం తగ్గిపోయింది. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వందమంది చేసే పనిని 50 మందితోనే చేయిస్తున్నారు. తక్కువ మందితో పని చేయించుకొని ఎక్కువ లాభాలు ఆర్జించేందుకే ప్రైవేటు, కార్పొరేట్ పెట్టుబడిదారులు ప్రయత్నిస్తున్నారు. ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యం వారికి ఉండదు. నయా ఉదారవాద విధానాలు అమల్లోకి తెచ్చిన ప్రభుత్వాలు ప్రైవేట్, కార్పొరేటీకరణకు పూనుకున్నాయి. లాభాల బాట నడిపే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మడంలో మునిగిపోయారు. నింగి నుండి నేల వరకు అన్నింటిలో ప్రభుత్వాలకు వాటిపై నియంత్రణ లేకపోవడంతో నిరుద్యోగం భారీ స్థాయికి పెరుగుతుంది. ఈ నిరుద్యోగ సమస్య నిర్మూలించబడాలంటే ఉపాధి కల్పనను ఓ హక్కుగా గుర్తించాల్సిన అవసరం ఉంది. ఒక వ్యక్తి నిరుద్యోగిగా ఉండటం అతడు లేదా ఆమె తప్పు కాదు. ముమ్మాటికీ ఆ వ్యక్తి జీవించే సమాజంలో ఉన్న సామాజిక వ్యవస్థది. ఆ వ్యక్తికి ఉపాధి కల్పించడం ఆ వ్యవస్థకు చేతకాలేదని అర్థం. మరి అటువంటప్పుడు ఉపాధి కల్పన విషయంలో ముందుకు తేవలసిన డిమాండ్ ఎలా ఉండాలి.. సమీప కాలంలో నిరుద్యోగ సమస్య నుండి కొంత ఊరట కలిగించేదిగా, ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలోనే కల్పించగలిగేదిగా ఉండాలి. అంటే ఉపాధి హక్కు ఒక సార్వత్రికమైన హక్కుగా ఉండాలి. రాజకీయ హక్కులు, పౌర హక్కులు ఏ విధంగా ప్రాథమిక హక్కులుగా గ్యారంటీ చేయబడ్డాయో అదే విధంగా ఉపాధి హక్కు కూడా గ్యారంటీ చేయబడాలి. ఉపాధి హక్కును గ్యారంటీ చేసి కనీస ప్రాథమిక ఆదాయాన్ని అమలు చేయడానికి జీడీపీలో 3 శాతం కన్నా ఎక్కువ ఖర్చు కాదు. ఒక నిరుద్యోగికి కనీస వేతనం నెలకు 20 వేల చొప్పున చెల్లించాలనుకుంటే ప్రస్తుతం నిరుద్యోగ రేటు 10% ఉంటుందని లెక్కవేస్తే దేశంలో ఉన్న నాలుగు కోట్ల మంది నిరుద్యోగులకు ఏడాదికి రూపాయలు 9.6 లక్షల కోట్లు అవసరమవుతుంది. ఇది మన జీడీపీలో 3.2శాతం. రాజకీయ పార్టీలు సైతం అయిష్టంగానైనా ఉపాధి కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని ఒప్పుకోక తప్పడం లేదు. అది వెంటనే సాధ్యం కాదని చెబుతూ ప్రతి ఒక్కరికి కనీస ప్రాథమిక ఆదాయం కల్పించాలన్న ప్రతిపాదనను ఓట్లు దండుకోవడానికి ముందుకు తెస్తున్నాయి.

## పాండిత్యానికి ప్రతిరూపం విద్వన్మణి రాజన్న శాస్త్రి...!



నిరంతర పఠన మందే మనసును లగ్నం చేసి, సిద్ధి పొందిన సాహితీ తాపసి కొరిడె రాజన్న శాస్త్రి. కావ్య వ్యాఖ్యల్లో మల్లినాథసూరి వలె, శాస్త్ర వ్యాఖ్యలలో అభినవ గుప్తుని వలె, శ్లేష రచనలో శ్రీహర్షుని వలె, కమనీయ కవితలో కాళిదాసు వలె వచన రచనలో దండి వలె, ప్రసంగాలలో కవిసామ్రాట్ వలె భాసించిన బహుముఖ ప్రజ్ఞాశాలి రాజన్న శాస్త్రి. వేద వేదాంగ శాస్త్ర ఆగమ సకల కళలకు కాణాచి అయిన ధర్మపురి క్షేత్రంలో 1933 జూన్ 2న జన్మించిన శాస్త్రి, ఇంటి వద్ద వేద సంస్కృత అధ్యయనాలు చేసి, మహారాష్ట్ర, గుజరాత్, ఇతర ప్రాంతాలలో లబ్ద ప్రతిష్టులైన తాడూరి బాలకృష్ణ శాస్త్రి వద్ద కావ్య పాఠాలు, పాలెపు వేంకటరాయ శాస్త్రి చెంత, అద్వైత పూర్వ మీమాంసాదులను అభ్యసించారు. సంస్కృతాంధ్రాలలో ప్రైవేటుగా పరీక్షలు రాసి ఉపాధ్యాయ, అధ్యాపక స్థాయి నుండి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్య స్థాయికి, స్వయం కృషితో చేరుకున్నారు. మనోహర కవితాధారలను స్రవించడమే కాకుండా, అమర భాషలు శ్లేషలో రెండర్థాలతో "బలి పుష్ట విలసితం"అనే పేరుతో కాకి, రాజకీయ నేతక్షుద్రవ్యంలో సమానులే అనే భావం ప్రకటితమయ్యేలా, ఆయన ద్వర్థి లఘు రచన సమస్త భారతావనిలో అభిమాన పాత్రతకు కారణమైంది. అలాగే , "గణనాయక స్తవం" పేరుతో రచన... పైకి గణపతి ప్రార్ధన, తరచి చూడ, లోన నాయకుల ప్రస్తావన ఇమిడించుకుంది. "మధుపవి గీతి" లో తేనెను త్రాగుతున్న తుమ్మెదను వర్ణిస్తూ త్రాగుబోతు దుశ్చర్యలను శ్లేషార్థంతో విరచించారు. హరిహర స్తుతి మరో శ్లేష కావ్యం. చలన చిత్రాలు కళ, విజ్ఞానం అందించాల్సిన సాధనాలుగా ఉండాలని, కానీ అది హింస, అశ్లీలతతో కూడి ఉంటున్నాయని ఆవేదన భరిత సామాజిక బాధ్యతలు వ్యక్తీకరించారు. అలంకార శాస్త్ర గ్రంథం పరిష్కారమే కాకుండా, అల్లసాని పెద్దనామాత్యుని "మను చరిత్ర" లోని ధ్వని సిద్ధాంత అనువర్తనాన్ని పరిశోధన గ్రంథ రూపంలో వెలువరించి, ప్రతిభను చాటి చెప్పి, డాక్టరేట్ పొందారు. చిన్నయసూరి బాల వ్యాకరణానికి వ్యాఖ్యానం రాశారు. మరో రచన తారావళి గ్రంథం పండితామోదం పొంది, దివంగత ప్రధాని పీ.వీ.నరసింహా రావు ద్వారా సన్మానితుల చేసింది. దివాకర్ల సాహితి ట్రస్టు నుండి పురస్కార గ్రహీతలు అయినారు.

# మణిపూర్‌లో పర్యటించండి మోడీని కోరుతూ మణిపూర్ యువతి నిరాహార దీక్ష




న్యూఢిల్లీ : గత సంవత్సరం మే నుండి మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసికెళ్లేందుకు దేశ రాజధానిలో 26 సంవత్సరాల మాలెమ్ తంగమ్ నిరాహార దీక్ష ప్రారంభించి మూడు వారాలు గడిచిపోయాయి. మణిపూర్‌లో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించాలని, శాంతిని, సాధారణ పరిస్థితులను నెలకొల్పే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని ఆమె కోరుతున్నారు. ఆపరేషన్స్ నిలిపివేతపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, కుకీ గ్రూపుల మధ్య కుదిరిన ఒప్పందాన్ని రద్దు చేయాలని కూడా ఆమె డిమాండ్ చేస్తున్నారు. తంగమ్ గత నెల 22న తన స్నేహితులతో కలిసి ఢిల్లీ యూనివర్సిటీలో నిరాహార దీక్షకు కూర్చున్నారు. ఆ తర్వాత ఆమె వివిధ రూపాల్లో తన నిరసనను తెలియజేశారు. ఫిబ్రవరి 27న తిరిగి మణిపూర్ చేరుకున్నప్పటికీ ఇంఫాల్‌లో దీక్షను కొనసాగించారు. ఆత్మహత్యకు పూనుకున్నారన్న ఆరోపణపై మణిపూర్ పోలీసులు ఆమెను ఈ నెల 2న అరెస్ట్ చేశారు. ఐదవ తేదీని విడుదల చేసి తిరిగి 6న అరెస్ట్ చేశారు. ప్రజా జీవనానికి ఆటంకం కలిగేలా నిరసల తెలిపారంటూ ఆరోపణ మోపారు.

## ప్రజాస్వామ్యాన్ని వెక్కిరిస్తున్న కులం, మతం....!

పాత తరం నాయకులు ఉన్నతమైన భావాలతో, సైద్ధాంతిక నిబద్ధతతో రాజకీయాల్లో కొనసాగారు. ఇప్పుడు ఆ పరిస్థితులు మచ్చుకైనా కనిపించడం లేదు. గతంలో పార్టీ ఫిరాయించే వారిని సమాజం చులకనగా చూసేది.కానీ ఇప్పుడు అవేమీ పట్టించుకోవడం లేదు. వారంలోపు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాబోతోందని వార్తలు వస్తున్న నేపథ్యంలో, రాజకీయం వాతావరణం వేడెక్కి జెండాలు, కండువాలు మారుస్తూ గోడలు దూకేస్తున్నారు. ఫిరాయించేవారికి, చేర్చుకునేవారికి ఇద్దరికీ విలువలు లేకుండా పోయాయి. గతంలో ఒకరిపై ఒకరు తీవ్రమైన విమర్శలు, ప్రతివిమర్శలు, ఆరోపణలు చేసుకున్నప్పటికీ తమ పార్టీలో చేరగానే వారు పునీతులు అవుతున్నారు. వారిని పరమ పవిత్రంగా చూస్తున్నారు. ఎన్నికలు సమీపించే కొద్ది రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. గాలి ఎటు వీస్తే అటు నాయకులు దూకుతున్నారు. రాజకీయాలు గాలివాటంగా మారిన నేపథ్యంలో సిద్ధాంతాలకు, విలువలకు స్థానం లేకుండా పోయింది. ఏదో ఒక పార్టీ తరపున టికెట్ దక్కించుకుని పోటీ చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారు. ప్రస్తుతం అవకాశవాదాన్నే అస్త్రంగా చేసుకుని అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అన్ని పార్టీలు ఫిరాయింపులను యథేచ్ఛగా, నిస్సిగ్గుగా ప్రోత్సహిస్తూనే ఉన్నాయి. ఇందుకు ఎవరూ అతీతులు కాదు. ఎంతో కష్టపడి, మరెంతో ఇష్టంతో గెలిపించిన తమ నాయకులు పార్టీలు ఫిరాయిస్తుంటే ప్రజలు కళ్లప్పగించి చూస్తున్నారు. అధికారమే ధ్యేయంగా ఫిరాయింపులను ప్రోత్సహించడంతో రాజకీయ స్వరూప, స్వభావాలే మారిపోతున్నాయి. వీటిని ప్రోత్సహించడంలో జాతీయ పార్టీలే ముందు వరుసలో ఉన్నాయి. ఇందులో బీజేపీ బాగా ఆరితేరింది. అభ్యర్థుల అవసరాలు, బలహీనతలే ఫిరాయింపులకు మూలం. ఎన్నికల బరిలో ప్రతిభకు, సమర్థతకు స్థానం లేకుండా పోయింది. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే సామాన్యులు, స్వతంత్ర అభ్యర్థుల ఉత్సాహాన్ని ప్రస్తుత పరిస్థితులు నీరుగారుస్తున్నాయి. మన రాజ్యాంగంలో రాజకీయ అసమానతలు లేవు కానీ.. కులం, డబ్బే కొలమానాలై ప్రజాస్వామ్యాన్ని వెక్కిరిస్తున్నాయి. ఎన్నికలు చాలా ఖరీదైపోయాయి. పోటీ చేసే ఔత్సాహికులు ఆర్థిక అంశాల్లో వెనకడుగు వేస్తున్నారు. తగినంత ఆర్థిక స్తోమత లేకపోతే ఏ పార్టీ తరపున కనీసం టికెట్ కూడా వచ్చే పరిస్థితి లేదు. సగటున ఒక్కో నియోజకవర్గానికి రూ.50 కోట్ల పైమాటే. రిజర్వ్ నియోజకవర్గాలకు ఇందుకు మినహాయింపేమీ లేదు. పార్లమెంట్ అభ్యర్థుల సంగతి సరేసరి. కనీసం రూ.150 కోట్లు పైమాటే. కొంతమంది అభ్యర్థులు టికెట్ తెచ్చుకునేందుకు అన్ని కోట్లు ఖర్చుపెడతాం, ఇన్ని కోట్లు ఖర్చు పెడతామంటూ పార్టీలను నమ్మించి తీరా చేతులెత్తేస్తున్నారు. దీంతో పార్టీలు కూడా అప్రమత్తమై ఏకంగా వారితో డిపాజిట్లు చేయిస్తున్నారు. సంక్షేమ పథకాలు ఓటర్లు తమ హక్కుగా భావిస్తున్నారు. ఎవరు గెలిచినా సంక్షేమ పథకాలకు ఢోకా ఉండదనే ధీమాలో ఓటర్లు ఉన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా పథకాల పేర్లు మారతాయే తప్ప వాటిని కొనసాగిస్తారని భావిస్తున్నారు. అన్ని రాజకీయ పక్షాలు కూడా అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం ఉచిత పథకాల పైనే మొగ్గు చూపుతున్నాయి. అభివృద్ధిని, సంక్షేమాన్ని సమదృష్టితో చూసే ముఖ్యమంత్రి ఎన్నికైతే బాగుంటుందని చైతన్యవంతమైన ఓటరు ఆలోచిస్తున్నారు. అందుకు భిన్నంగా ఓటరు బలహీనతలపై మాత్రమే రాజకీయ పక్షాలు దృష్టి పెడుతున్నాయి. రాష్ట్ర ప్రయోజనాలను అటు పార్టీలు, ఇటు ప్రజలు పట్టించుకోవడం ఎప్పుడో మానేశారు. ఎన్నికల ప్రచారం, ఓటరు స్లిప్పుల పంపిణీ, పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్ల వరకు రోజువారీ కూలీలతోనే నడిపిస్తున్నారు. కార్పొరేట్ ఎన్నికల సంస్కృతిలో భాగంగా ఓటర్లకు అలవాటు చేసినట్లే ఆయా పార్టీల కార్యకర్తలకు కూడా అన్ని అవలక్షణాలను అలవాటు చేశారు. గతంలో ఆయా పార్టీ కార్యకర్తలే అన్ని బాధ్యతలు చూసుకుంటూ తమ తమ పార్టీ అభ్యర్థుల విజయానికి చిత్తశుద్ధితో పని చేసేవారు. అలా పనిచేసేవారు క్రమేణా అన్ని పార్టీల్లో కూడా దూరం అవుతున్నారు. ప్రతి పనికి విలువ కట్టి కొనుక్కుంటున్నారు. పని సంస్కృతికి, శ్రమకు గుర్తింపు లేకుండా పోయింది. దీంతో నాయకులు, కార్యకర్తలు అభద్రతాభావానికి లోనవుతున్నారు. ప్రజల ఇష్టాఇష్టాలతో సంబంధం లేకుండా డబ్బు, కులమే ప్రామాణికంగా అభ్యర్థులను ఎంపిక చేసి వారి నెత్తిన రుద్దుతున్నారు. ఎన్నికల వ్యాపారంలోకి పారిశ్రామికవేత్తలు ప్రవేశించి కోట్లు పెట్టుబడులుగా పెట్టి, అధికారాన్ని హస్తగతం చేసుకుని లాభాలు ఆర్జిస్తున్నారు. దీంతో రాజకీయాలు ఫక్తు వ్యాపారంగా మారిపోయాయి. గతంలో ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాల గురించి ఆలోచించేవారు. కానీ ఇప్పుడు ఓడిన, గెలిచిన పార్టీలు రెండూ నిత్యం ఎన్నికల కోణంలోనే పనిచేస్తున్నాయి. ఎంతసేపు ఓటర్లను ఎలా ప్రలోభపెట్టాలి, వారి బలహీనతలను ఎలా సొమ్ము చేసుకోవాలని ఆలోచిస్తున్నాయి. ఎన్నికలు ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరిగే పండుగలాగా ఓటర్లు చూస్తున్నారు. ఆ సమయంలో అందే తాత్కాలిక తాయిలాల కోసం ఎదురుచూస్తున్నారే తప్ప.. తమ భవిష్యత్ ను మార్చే ఎన్నికలుగా వాటిని చూడటం లేదు. దీంతో ఓటు అమ్మకపు వస్తువుగా మారిపోయింది. దీనికితోడు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా ఓటు హక్కును వినియోగించుకునే పరిస్థితులు లేవు. అధికార, ధన బలం ఉన్నవారే ఎన్నికలను శాసిస్తున్నారు. స్వయంప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘాన్ని రాజ్యాంగం మనకు అందించింది. కానీ క్రమేణా అది తన స్వయంప్రతిపత్తిని కోల్పోయింది. గతంలో ఎన్నికల సమయంలో బూతుల్లో ఓట్ల రిగ్గింగులు జరిగేవి. ఇప్పుడు ఏకంగా ఓటర్ల లిస్టులనే రిగ్గింగ్ చేస్తున్నారు. కులం, మతం, ప్రాంతం, డబ్బు అన్నింటిని ప్రయోగించడంతో ఎన్నికల వాతావరణం పూర్తిగా కలుషితమై పోయింది. ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయ రంగంలో ప్రవేశం చేసేవారి సంఖ్య బాగా తగ్గిపోయింది.

## ఇఎఫ్‌టిఏతో భారత్ ఒప్పందం




**న్యూఢిల్లీ :** ఐరోపా స్వేచ్ఛా వాణిజ్య సంఘం (ఇఎఫ్‌టిఎ)తో భారత్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం అనేక పారిశ్రామిక ఉత్పత్తులపై ముఖ్యమైన సుంకాలను ఎత్తివేసేందుకు భారత్ అంగీకరించింది. దీనికి ప్రతిగా ఇఎఫ్‌టిఎ దేశాలు వచ్చే 15 ఏళ్లలో భారత్‌లో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడతాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ఈ ఒప్పందం కుదుర్చుకోవడం కోసం భారత్, ఇఎఫ్‌టిఎ మధ్య గత 16 ఏళ్ల వ్యవధిలో అనేక రౌండ్లు జరగడం విశేషం. ఇఎఫ్‌టిఎలో స్విట్జర్లాండ్, నార్వే, ఐస్‌లాండ్, లైచ్టెనెస్టియా దేశాలు ఉన్నాయి. ఇవన్నీ నాన్ యురోపియన్ దేశాలు. ఎగుమతులను పెంచడం, పెట్టుబడులను ప్రోత్సహించడం, ఉపాధిని సృష్టించడం వంటి లక్ష్యాల సాధనకే ఇఎఫ్ఎటితో ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు. అయితే భారత్ నుంచి ఇఎఫ్ఎటి దేశాలకు 2022-23 నాటికి ఎగుమతులు 1.92 బిలియన్ డాలర్లు ఉండగా, ఈ దేశాల నుంచి దిగుమతులు మాత్రం 16.74 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

## ప్రాణం తీసిన టెస్లా కారు రివర్స్ అమెరికాలో విషాదం




**వాషింగ్టన్ :** అమెరికాతో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. డ్రైవింగ్ మోడ్‌లో ఉండాల్సిన టెస్లా కారును పొరపాటున రివర్స్ మోడ్‌కు మార్చడంతో అది చెరువులోకి దూసుకెళ్లింది.ఈ ప్రమాదంలో అమెరికా రిపబ్లికన్ పార్టీ సెనెటర్ మిట్చ్ మెక్‌కానెల్ బంధువు, ప్రముఖ షిప్పింగ్ కంపెనీ ఫార్‌మోస్ట్ గ్రూప్ సీఈఓ ఏంజెలా చావో(50) మృతి చెందారు. శుక్రవారం రాత్రి ఆమె తన మిత్రులతో కలిసి టెక్సాస్‌లోని ఆస్టిన్ సమీపంలో ఉన్న తన ప్రైవేట్ అతిథి గృహానికి వెళ్లారు.900 ఎకరాల్లో ఈ ఎస్టేట్ విస్తరించి ఉంది. మిల్లర్ సెలయేర్ ఇక్కడ ఈ ఎస్టేట్ గుండా ప్రవహిస్తోంది. ఏంజెలా చావో ఓ రెస్టారెంట్‌కు వెళ్లి, రాత్రిపూట టెస్లా కారులో తన అతిథి గృహానికి బయలుదేరారు. మధ్యతో త్రీ పాయింట్ మూలమలుపు వచ్చింది. దానిని దాటే క్రమంలో ఏంజెలా గందరగోళానికి గురై పొరపాటున కారును రివర్స్ మోడ్‌లోకి మార్చారు. దాంతో అది వేగంగా వెనక్కి వెళ్లి కొలనులో పడిపోయింది. ఏంజెలా భయాందోళనకు గురై స్నేహితురాలికి ఫోన్ చేశారు. వెంటనే గెస్ట్ హౌస్ మేనేజర్, పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అప్పటికే కారు పూర్తిగా మునిగిపోయింది. అద్దాలు చాలా స్ట్రాంగ్‌గా ఉండటంతో వాటిని పగలగొట్టడం సాధ్యం కాలేదు. చివరికి కారును బయటకు తీసినా అప్పటికే ఏంజెలా ప్రాణాలు కోల్పోయారు. ఆమె అమెరికాలో ప్రముఖ బిలియనీర్, వెంచర్ క్యాపిటలిస్ట్ జిమ్ బ్రేయార్ సతీమణి.

## కెనడాలో 'ట్రూడో'కు షాక్...



ఒట్టావా: కెనడాలో ప్రధాని జస్టిన్ ట్రూడో నేతృత్వంలోని లిబరల్ పార్టీ ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. పోస్ట్ మీడియా కోసం ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో 70 శాతం మంది ట్రూడో ప్రభుత్వం పట్ల వ్యతిరేకతతో ఉన్నట్లు తేలింది.దేశంలో పాలన సరిగా లేదని 60 శాతం మంది ట్రూడో ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరిలో 43 శాతం మంది 2021 ఎన్నికల్లో ట్రూడో ప్రభుత్వానికి ఓటు వేసిన వారే కావడం గమనార్హం.దేశంలో పెరగిపోతున్న ద్రవ్యోల్బణం, పెరిగిపోతున్న జీవన ఖర్చు, ఆరోగ్య రంగం, ప్రజల ఇళ్లు కొనుగోలుచేసే శక్తి వంటి అంశాల వచ్చే ఏడాది (2025) జరిగే సాధారణ ఎన్నికల్లో ట్రూడోకు వ్యతిరేకంగా పనిచేయనున్నట్లు చెబుతున్నారు. కాగా, నాన్ ప్రాఫిట్ అంగుస్ రెడ్ సంస్థ(ఏఆర్ఐ) నిర్వహించిన సర్వేలోనూ కేవలం 17 శాతం మంది మాత్రమే ట్రూడో తిరిగి ప్రధాని అవ్వాలని కోరుకుంటున్నారు. 28 శాతం మంది 'నన్ ఆఫ్ ద అబోవ్' ఆప్షన్‌ను ఎంచుకున్నారు. ఈ సర్వేలో కన్జర్వేటివ్ నేత పియెర్రే పోలీవర్ పట్ల మాత్రం కాస్త మెరుగైన స్పందన వచ్చింది.

## ఆస్ట్రేలియాలో హైదరాబాద్ యువతి దారుణహత్య



మెల్‌బోర్న్ (ఆస్ట్రేలియా) : ఆస్ట్రేలియాలో దారుణ ఘటన జరిగింది. ఆస్ట్రేలియాలోని విక్టోరియా రాష్ట్రం బక్‌లేలో హైదరాబాద్ ఏఎస్‌రావునగర్‌కు చెందిన వివాహిత చైతన్య మదగాని అలియాస్ శ్వేతను గత శనివారం దుండగులు హత్య చేశారు. చైతన్యను చంపిన దుండుగులు ఆమె మృతదేహాన్ని రోడ్డు పక్కన చెత్త డబ్బాలో పారేశారు. హత్యకు సంబంధించి సెకండ్ క్రైమ్ సీన్‌ను పాయింట్ కుక్‌లోని మిర్కా వేలో ఉన్న చైతన్య ఇంట్లో పోలీసులు రీ క్రియేట్ చేశారు. అయితే హత్య చేసిన వాళ్లు చైతన్యకు తెలిసిన వాళ్లేనని పోలీసులు చెబుతున్నారు. ఆమెను చంపిన తర్వాత దుండగులు వేరే దేశానికి పారిపోయారని తెలిపారు. హత్య చేసిన వారికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవని పోలీసులు వెల్లడించారు. శ్వేత భర్త, మూడేళ్ల కొడుకు తిరిగి హైదరాబాద్‌కు వచ్చేశారు.

## యూసఫ్ పఠాన్, రచనకు లోక్‌సభ సీట్లు





**కోల్‌కతా :** త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి పశ్చిమ బెంగాల్‌లో టిఎంసి ఆదివారం అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. బహరామ్‌పుర్ నుంచి మాజీ క్రికెటర్ యూసుఫ్ పఠాన్ బరిలో దిగనున్నారు. హుగ్లీ నుంచి నటి రచనా బెనర్జీకి అవకాశం కల్పించారు. ఆమె తెలుగులో బావగారు బాగున్నారా?, కన్యాదానం, మావిడాకులు చిత్రాల్లో నటించారు. అవినీతి ఆరోపణలపై పార్లమెంటు సభ్యత్వం కోల్పోయిన మహువా మొయిత్రా మరోసారి కృష్ణానగర్ నుంచి పోటీ చేయనున్నారు.

## హద్దు మీరినా ఇజ్రాయిల్‌కే మద్దతు



**విల్మింగ్టన్ :** యుద్ధోన్మాదంతో రగిలిపోతూ గాజాలో మారణకాండ సాగిస్తున్న ఇజ్రాయిల్‌కు అమెరికా మరోమారు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. గాజాపై దాడుల విషయంలో ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహుకు తాము అన్ని విధాల మద్దతుగా ఉంటామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి నిస్సిగ్గుగా ప్రకటించారు. గాజా విషయంలో నెతన్యాహు తీసుకుంటున్న చర్యలు ఇజ్రాయిల్‌కే నష్టం చేస్తాయని, గాజాపై దాడుల విషయంలో నిబంధనలకు ఇజ్రాయిల్ కట్టుబడి లేదని చెబుతూనే%ా% ఎంత హద్దు మీరినా అంతిమంగా తమ మద్దతు ఇజ్రాయిల్‌కే ఉంటుందని చెప్పారు. ఇజ్రాయిల్ దేశ రక్షణ, అక్కడి పౌరుల భద్రత చాలా కీలకమని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఆ దేశానికి కొన్ని రకాల ఆయుధాలను అందించటం, ఐరన్ డోమ్ వ్యవస్థకు మద్దతివ్వటం వంటి విషయాల్లో రాజీ ఉండదని స్పష్టం చేశారు. తన అభిప్రాయాన్ని నేరుగా ఇజ్రాయిల్‌కు వెళ్లి అక్కడి పార్లమెంటుకే తెలియజేయాలనుకుంటున్నానని బైడెన్ వెల్లడించారు.

# అరటి ఆకులో భోజనం తినడం వల్ల.. ఇన్ని లాభాలా..!!

మన హిందూ సాంప్రదాయంలో అరటి ఆకు,అరటి చెట్టు,అరటి పండుకు ఎంతో ప్రాధాన్యత ఉంది.వీటివల్ల చాలా పవిత్రత లభిస్తుందని భావిస్తూ ఉంటాము.ఇంకా ఇక ఫంక్షన్లలో అయితే అరిటాకు భోజనం తింటే చాలా మంచిదని అరిటాకులోనే భోంచేస్తూ ఉంటాము. సాధారణంగా అరటిపండు లో చాలా మంచి ఆరోగ్యానికి చాలా మంచి జరుగుతుందని తీసుకుంటూ ఉంటాము. కానీ అరిటాకు వల్ల కూడా చాలా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఈ అరిటాకులో ఎన్నో ఆయుర్వేద గుణాలు దాగి వున్నాయ్ కనుక. మరి అవేంటో చూద్దాం పదండి.. రోజూ అరిటాకు ఒక స్పూన్ మొతాదులో తీనుకోవడం వల్ల డైజేషన్ ప్రాబ్లమ్స్ పూర్తిగా తొలగిపోతాయి.ఎండిన అరటి ఆకులను తీసుకోవడం వల్ల రక్తస్రావంతో కూడిన విరేచనాలు నయమవుతాయి.అంతేకాక గాయం చిన్నదైతే అరటి ఆకు రసం తాగితే తొందరగా ఉపశమనం కలుగుతుంది. ఎవరైనా అధిక స్ట్రెస్ తో ఇబ్బంది పడుతూ ఉంటే,అరటి ఆకులో ఐస్ ముక్కను చుట్టి తలపై మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తొందరగా తగ్గుతుంది.చర్మ అలర్జీ కలిగినప్పుడు ఉన్నవారికి, ఆ చర్మంపై అరిటాకు రసాన్ని రాయడంతో చాలా ఉత్తమం.అరటి ఆకు కషాయాన్ని రోజుకు ఒకసారి తాగితే జ్వరం కూడా తగ్గుతుంది. అరటి ఆకు రసాన్ని తీసుకుని జుట్టు కుదుళ్లకు అప్లై చేసి బాగా అరిన తర్వాత తలస్నానం చేస్తే చుండ్రును కలిగించే పంగస్ తొలగిపోయి జుట్టు పొడుగ్గా పెరుగుతుంది. కాలిన గాయాలు మరియు మచ్చలు వున్నాత్తాయితే అరటి ఆకును తీసుకొని వేడిచేసి,అల్లం నూనెలో ముంచి గాయంపై కట్టితే గాయం తొందరగా మానిపోతుంది.కడుపుతో వున్నవారు అరటి ఆకులను ఇంచ్ మొత్తాదులో తినడం అలవాటు చేసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది.మిరప మొక్క చిగురు ఆకు, అరటి ఆకు రసాన్ని కలిపి రాసుకుంటే మచ్చలు, దురద వంటి సమస్యలు తొందరగా నయమవుతాయి. దోమలు కుట్టడం,పొక్కులు వస్తే అరటి ఆకు రసం, ఆలివ్ ఆయిల్,మైనం కలిపి అప్లై చేయడంతో పొక్కులు తొలగిపోతాయి.




## రోజు ఈ డ్రింక్ తాగారంటే ఏ రోగం మీ దరి రాదు?




జీలకర్ర ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇది కేవలం ఆహారానికి రుచిని మాత్రమే అందించడమే కాకుండా మన శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా ఇస్తుంది. ఈ జీలకర్రలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉన్నందు వలన అధిక బరువు చాలా ఈజీగా తగ్గడంలో కూడా మనకు ఈ జీలకర్ర ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కాబట్టి దీన్ని ఖచ్చితంగా తీసుకోవాలి.జీలకర్ర కలిపిన నీరు కూడా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ నీటి వల్ల కలిగే మేలు గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.గర్భధారణ సమయంలో జీర్ణక్రియను మెరుగుపరచడంలో జీలకర్ర నీరు కూడా ప్రభావవంతంగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఇది కార్బోహైడ్రేట్లు మరియు కొవ్వుల జీర్ణక్రియకు అవసరమైన ఎంజైమ్‌లకు ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. జీలకర్రలోని ఫ్లేవనాయిడ్స్ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తాయి. జీలకర్ర టైప్ 2 డయాబెటిస్‌లో ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, సీరం ఇన్సులిన్ స్థాయిలను తగ్గిస్తుంది. జీలకర్రలో ఉండే ఐరన్, పీచు రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి, సీజనల్ వ్యాధులతో పోరాడటానికి బాగా ఉపయోగపడుతుంది. ఒక గ్లాసు జీలకర్ర నీరు తాగడం వల్ల మీ పొట్ట ఎక్కువసేపు నిండుగా ఉంటుంది. మరే ఇతర జంక్ ఫుడ్ తినకుండా చేస్తుంది.శరీరంలోని అధిక కొవ్వును తగ్గించడంలో జీలకర్ర సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. జీలకర్ర నీరు తాగటం వల్ల శరీరం కొత్త, ఆరోగ్యకరమైన కణాలను ఉత్పత్తి చేస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీవక్రియ రేటును పెంచుతుంది. జీలకర్ర నీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఒక టీస్పూన్ జీలకర్రలో ఏడు నుంచి ఎనిమిది కేలరీలు మాత్రమే ఉంటాయి.

## థైరాయిడ్ పెషేంట్స్ ఈ ఫుడ్ తింటున్నారా?



'ఆకలి ఎక్కువ అవ్వడం, బరువు తగ్గడం, చెమటలు ఎక్కువ పట్టడం, చిరాకు, స్థిమితం లేకపోవడం, నిద్ర లేమి, నీరసం, ఎక్కువసార్లు విరేచనం అవ్వడం, నెలసరిలో రక్తస్రావం తక్కువగా అవ్వడం, వేడిని తట్టుకోలేక పోవడం, గొంతు ముందు వాపు, గుండె దడ అనిపించడం, కళ్ళు పెద్దవిగా అవ్వడం, చేతులు వణకడం వంటివి హైపర్ థైరాయిడ్ లక్షణాలు'.హైపర్ థైరాయిడిజం అంటే థైరాయిడ్ హార్మోన్లు అవసరమైన వాటికంటే అధికంగా ఉత్పత్తి అయ్యే పరిస్థితిని హైపర్ థైరాయిజం అంటారు. ప్రస్తుత రోజుల్లో థైరాయిడ్ తో బాధ పడుతోన్న వారి సంఖ్య రోజురోజూకు పెరిగిపోతుంది. కాగా హైపర్ థైరాయిడ్ సమస్యతో బాధపడుతోన్న వారు కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉంటే మేలని.. ఈ ఫుడ్ తీసుకున్నట్లైతే సమస్య మరింత ఎక్కువయ్యే అవకాశముందని తాజాగా నిపుణులు చెబుతున్నారు. థైరాయిడ్ ఉన్నవారు ఏ ఏ ఆహారాలు తీసుకోకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. ధాన్యాలు: హైపర్ థైరాయిడ్ ఉన్నవారు ధాన్యాలు ఎక్కువగా తీసుకోకూడదు. ఎందుకంటే వీటిలో గోయిట్రోజెన్ ఉంటుంది. ధాన్యాలు అధికంగా తిన్నట్లైతే థైరాయిడ్ పనితీరుకు ఆటంకం కలిగిస్తుంది. బ్రోకలీ: బ్రోకలీ కూరతో బోలెడన్నీ ప్రయోజనాలున్నప్పటికీ థైరాయిడ్ పెషేంట్స్ కు మాత్రం అస్సలు మంచిది కాదంటున్నారు నిపుణులు. కాగా థైరాయిడ్ ఉన్నవారు బ్రోకలీ, కాలీఫ్లవర్, క్యాబేజీ, వంటివి ఎక్కువగా తినకూడదు. బంగాళదుంప చిప్స్: చిన్న నుంచి పెద్దల వరకు ఎంతో ఇష్టంగా తినే చిప్స్ థైరాయిడ్ పెషేంట్స్ తినకూడదు. బంగాళదుంప చిప్స్, కుకీలు, కేక్స్ వంటివి థైరాయిడ్ ఉన్నవారికి నష్టం కలిగించడమే కాకుండా ఆరోగ్యాన్ని పాడు చేస్తాయి.డ్రై ఫ్రూట్స్: థైరాయిడ్ తో ఉన్నవాళ్లు డ్రై ఫ్రూట్స్ ఎక్కువగా తినకూడదు. ఈ గింజల్లో గోయిట్రోజెన్ అని పిలువబడే సమ్మేళనం ఉంటుంది. కాగా డ్రై ఫ్రూట్స్ ఎక్కువగా తింటే థైరాయిడ్ పనితీరును దెబ్బతీస్తాయి. అవిసె గింజలు: ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే అవిసె గింజలు థైరాయిడ్ ఉన్నవారు కనుక తింటే సమస్య మరింత పెరిగే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు. అవిసె గింజల్లో కూడా గోయిట్రోజెన్ ఉంటుంది. కాగా థైరాయిడ్ పనితీరుకు ఆటంకం కలిగిస్తుంది.

## వేసవిలో తప్పనిసరిగా ఈ పండు తినాలి...?



వేసవిలో తప్పనిసరిగా ఈ పండు తినాలి ?వేసవి కాలంలో పుచ్చకాయను తీసుకోవడం వల్ల సమ్మర్‌లో వచ్చే సమస్యలకు చెక్ పెట్టొచ్చు. పుచ్చకాయలో ఉండే నీటి శాతం శరీరానికి మంచి చేస్తుంది.ఇందులోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, పోషకాలు ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. పుచ్చకాయ తీసుకుంటే కలిగే ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..చర్మ సమస్యలకు కూడా వాటర్ మిలాన్ దివ్యౌషధంగా పనిచేస్తుంది. ఇందులోని విటమిన్ ఏ, విటమిన్ సీ వల్ల చర్మ ఆరోగ్యంగా ఉంటుంది.జీర్ణ సంబంధిత సమస్యలకు కూడా పుచ్చకాయ బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. ఫైబర్ పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అలాగే జీర్ణ వ్యవస్థలోని వ్యర్థాలను బయటకు పంపండంలో కీలక పాత్ర పోషిస్తుంది.కండరాల నొప్పులతో బాధపడేవారికి కూడా పుచ్చకాయ ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఇందులో ఉండే సిట్రులైన్ అమైనో యాసిడ్ కండరాల నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది.వేసవిలో తప్పనిసరిగా ఈ పండు తినాలి. వాటర్ మిలాన్‌లో ఉండే విటమిన్ సి, కెరొటినాయిడ్, లైకోపీన్, కుకుర్బిటాసిన్ సహా పలు యాంటీఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడేందుకు సాయపడతాయి. దీంతో క్యాన్సర్ వంటి సమస్యలు దరిచేరకుండా చూసుకోవవచ్చు.వాటర్ మిలన్ పోషకాలకు పెట్టింది పేరు. ఇందులోని పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ ఎ, విటమిన్ సి సహా పలు రకాల పోషకాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. ఇందులోని సిట్రులైన్ శారీరక చురుకుదనాన్ని పెంచుతుంది.పుచ్చకాయ బరువు తగ్గించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది. దీనికి కారణంగా పుచ్చికాయలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అంతేకాకుండా పుచ్చకాయ తిన్న వెంటనే కడుపు నిండిన భావన కలుగుతుంది. అందువల్ల బరువు పెరగడం కూడా కంట్రోల్ అవుతుంది.సాధారణంగా సమ్మర్‌లో ఎదురయ్యే సమస్యల్లో డీ హైడ్రేషన్ ఒకటి. ఎంత నీరు తీసుకున్నా ఈ సమస్య ఏర్పడుతుంది. ముఖ్యంగా బయట తిరిగే వారు డీ హైడ్రేషన్‌కు ఎక్కువ గురవుతారు. కాబట్టి సమ్మర్‌లో కచ్చితంగా పుచ్చకాయ తీసుకోవాలని చెబుతున్నారు. ఇందులో 92 శాతం నీరే ఉంటుంది. పుచ్చకాయ తీసుకుంటే కలిగే ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..చర్మ సమస్యలకు కూడా వాటర్ మిలాన్ దివ్యౌషధంగా పనిచేస్తుంది. ఇందులోని విటమిన్ ఏ, విటమిన్ సీ వల్ల చర్మ ఆరోగ్యంగా ఉంటుంది.

## ఒక్క బ్రెడ్ ఫ్రూట్‌తో ఇన్ని ప్రయోనాలా..!

సాధారణంగా పండ్లను తీసుకోవడం వల్ల,మన శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.అలాంటి కోవలోకి వస్తుంది బ్రెడ్ ఫ్రూట్.ఇది మన దేశంలో అంతగా పండక పోవచ్చు.కానీ ఇది మల్బరీ మరియు జాక్ ఫ్రూట్ రకానికి చెందిన పండు.మరియు ఇది తినడానికి కూడా తియ్య తియ్యగా,పుల్లపుల్లగా చాలా రుచికి భలేగా ఉంటుంది.ఒక్కసారి ఈ పండు తినడం అలవాటు చేసుకున్నారంటే అస్సలు వదలలేరు. ఈ పండు తినడం వల్ల,రుచి ఎంత ఇష్టంగా ఉంటుందో,అంతకంటే ఎక్కువే ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయని చెబుతున్నారు ఆహార నిపుణులు.అసలు ఒక్క బ్రెడ్ ఫ్రూట్ తిన్నామంటే..ఏ ఇతర ఆహారం అవసరం లేదని కూడా చెబుతున్నారు.అలాంటి బ్రెడ్ ఫుట్ వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో మనము తెలుసుకుందాం పదండీ..బ్రెడ్ ఫ్రూట్ ఒక పోషకాల గని అని చెప్పవచ్చు.ఇందులో అవసరమైన విటమిన్లు,ఖనిజాలు,యాంటీఆక్సిడెంట్లు పుష్కళంగా లభిస్తాయి.ఇది విటమిన్ సి పుట్టినిల్లు అని చెప్పవచ్చు.దీనిని తరుచూ తీసుకోవడంతో,రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మరియు ఆరోగ్యకరమైన చర్మానికి అవసరమైన కొల్లాజెన్ ఉత్పత్తిలో సహాయపడుతుంది. అంతేకాక ఇందులో విటమిన్ ఎ,పొటాషియం, మెగ్నీషియం,ఫైబర్ అధికంగా లభించి,మొత్తం ఆరోగ్య శ్రేయస్సుకు దోహదం చేస్తుంది.
పెరుగులో ఉన్న ప్రోబయాటిక్స్ ఈ పండులో కూడా లభిస్తాయి.దీనిని తరచూ తీసుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడి,గ్యాస్,మలబద్ధకం,అజీర్తి వంటి సమస్యలు తొలగుతాయి.ఈ ఫ్రూట్‌లో పొటాషియం కంటెంట్ అధికంగా లభించడంతో గుండె ఆరోగ్యానికి మంచి సపోర్ట్‌గా పనిచేస్తుంది.ఇది అధిక బిపిని నియంత్రించడంలోను,వ్యాధుల



ప్రమాదాన్ని తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది.మరియు నరాల బలహీనతను తగ్గిస్తుంది.ఈ ఫ్రూట్లో అధిక ఫైబర్ కంటెంట్ ఉండడం వల్ల,కొంచెం తిన్నా సరే ఎక్కువ తిన్న ఫీలింగ్ వచ్చి,ఇతర ఆహారాలపై మనసు వెళ్లకుండా చేస్తుంది.దీనితో అధికంగా తినాలనే కోరిక తగ్గడంతో,బరువును అదుపులో ఉంచుకోవచ్చు.మరియు కిడ్నీ పనితీరును మెరుగుపరుస్తుంది. మరియు ఇందులో విటమిన్ ఏ అధికంగా లభించడంతో కంటి చూపు మరియు జుట్టు పెరుగుదలకు కూడా ఇది చాలా బాగా ఉపయోగపడుతుంది. కావున ఇన్ని పోషకాలు కలిగిన ఈ ఫ్రూట్ ను మార్కెట్లో దొరికినప్పుడు మాత్రం అస్సలు వదలకుండా ఇంటికి తెచ్చుకొని చాలా ఉత్తమం. మరియు ఇది తినడానికి కూడా తియ్య తియ్యగా,పుల్లపుల్లగా చాలా రుచికి భలేగా ఉంటుంది.ఒక్కసారి ఈ పండు తినడం అలవాటు చేసుకున్నారంటే అస్సలు వదలలేరు.ఈ పండు తినడం వల్ల,రుచి ఎంత ఇష్టంగా ఉంటుందో,అంతకంటే ఎక్కువే ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయని చెబుతున్నారు ఆహార నిపుణులు.

## పామాయిల్ వాడే గృహిణులకు షాకింగ్ న్యూస్..!




పామాయిల్ ఒక రకమైన నూనె. దీన్ని వంటలకు ఎక్కువగా ఉపయోగిస్తారు. దేశంలోకెల్లా ఆంధ్రప్రదేశ్ లోనే ఆయిల్‌పాం తోటల సాగు అత్యధికంగా ఉంది.రాజమండ్రి నుంచి ఏలూరు రైలులో వెళ్తున్న దారిలో ఈ తోటలు మనకు కనువిందు చేస్తాయి. తక్కువ ఖర్చు, తక్కువ శ్రమతో నాణ్యమైన పంట దిగుబడి పొందే పంట ఆయిల్ పామ్. ఈ పంటకు మార్కెట్‌లో ఎక్కువగా డిమాండ్ ఉంటుంది. ఇతర వంట నూనెలతో పోల్చి చూసినట్లైతే పామాయిల్ ధర చాలా తక్కువ ఉంటుంది. లీటర్ పామాయిల్ ధర రూ. 100 కంటే తక్కువగాఉంటుంది. తక్కువ ఖర్చుని ఎక్కువమంది తరచూ పామాయిల్ ను వంటల్లో వాడుతుంటారు. హోటళ్లు, రెస్టారెంట్లు ఎక్కువగా పామాయిల్‌నే ఉపయోగిస్తారు. కానీ పామాయిల్ అధికంగా యూజ్ చేయడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయని తాజాగా నిపుణులు వెల్లడించారు. అవేంటో ఇప్పుడు చూద్దాం..ప్రతి రోజూ పామాయిల్ వాడటం వల్ల ఫ్యాటీ లివర్, క్యాన్సర్ లాంటి సమస్యలు వస్తాయి. దీనిలో అన్ సాచురేటెడ్ ఫ్యాట్ కంటెంట్ అధికంగా ఉంటుంది.

## వెంటనే రూ. 15 లక్షలు ఇచ్చేశాడట..

రజినీకాంత్ చేసిన లాల్ సలాం సినిమా ఘోరంగా దెబ్బేసింది. ఈ సినిమా వచ్చిన సంగతి పోయిన సంగతి కూడా తెలియకుండా అయిపోయింది. అయితే ఈ మూవీ షూటింగ్ టైంలో రజినీకాంత్ మాత్రం ఓ సాయం చేశాడు. ఈ మేరకు నటుడు లివింగ్ స్టన్ చెప్పిన మాటలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. రజినీకాంత్ సూపర్ స్టార్‌గా వెండితెరపై తిరుగులేని క్రేజ్, ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నారు. కేవలం సౌత్‌లోనే కాదు నార్త్‌లోనూ రజినీ ఫాలోయింగ్ భారీ స్థాయిలో ఉంటుంది. తెరపై ఎంత విలాసవంతంగా కనిపించినా, నటించినా కూడా నిజ జీవితంలో మాత్రం నిరాండబరంగా ఉంటాడు. రజినీకాంత్ సేవా కార్యక్రమాల గురించి కోలీవుడ్ నటీనటులు ఎంతో చెబుతుంటారు. త్వరలోనే రజినీకాంత్ ఓ హాస్పిటల్ కట్టిస్తాడని టాక్ బయటకు వచ్చింది. రజినీకాంత్ చేసే గుప్త దానాలు బయటకు రావని అంటుంటారు. తాజాగా ఓ నటుడు రజినీ చేసిన సాయం గురించి చెప్పి ఎమోషనల్ అయ్యాడు. లివింగ్ స్టన్ అనే యాక్టర్.. తన భార్యకు హార్ట్ కు సంబంధించిన ట్రీట్ మెంట్ చేయించాల్సి వచ్చిందట. అందు కోసం రజినీకాంత్ 15 లక్షలు ఇచ్చాడట. డబ్బులు తీసుకోవాలా వద్దా అని లివింగ్ స్టన్ ఆలోచిస్తుంటే.. నేను నీ బ్రదర్ లా ఇస్తున్నాను తీసుకో..ఇంకా కావాలంటే చెప్పు అని రజినీకాంత్ అన్నాడట.. బైబిల్ లో చెప్పినట్లు కుడిచేత్తో చేసే సాయం ఎడమచేతికి తెలియకూడదనే విషయాన్ని ఆయన పాలో అవుతున్నారేమో.. చాలా మందికి ఆయన సాయం చేస్తున్నారు..అంటూ లివింగ్ స్టన్ చెప్పిన మాటలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. అలా రజినీకాంత్ చేసిన సాయం గురించి నటుడు లివింగ్ స్టన్ చెప్పిన మాటలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. దటీజ్ తలైవా.. అందుకే సూపర్ స్టార్ అయ్యారు.. ఎంత ఎదిగినా ఒదిగి ఉంటారు.. డబ్బు ఎంతున్నా కూడా నిరాడంబరంగా ఉంటారు అని ఫ్యాన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. లివింగ్ స్టన్ చెప్పిన ఈ ఘటన లాల్ సలాం షూటింగ్‌లో జరిగిందట. రజినీకాంత్ చివరగా జైలర్ అంటూ బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టాడు. స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చిన లాల్ సలాం బెడిసి కొట్టేసింది. ఇప్పుడు వేట్టయాన్ అనే చిత్రానికి సంబంధించిన షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. ఆ తరవాత లోకేష్ కనకరాజ్‌తో ఓ సినిమాను చేస్తాడు. జైలర్ 2 కూడా వచ్చే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది.






## ప్రియుడితో జంటగా శ్రీవారి చెంత

ప్రియుడితో జంటగా శ్రీవారి చెంత జాన్వీ కపూర్! తన లుక్ కి సంబంధించిన పోస్టర్ రిలీజ్ చేసి జాన్వీకి శుభాంకాక్షలు తెలియజేసారు. అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల కుమార్తె జాన్వీకపూర్ నేటితో 27వ వసంతంలోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా అమ్మడి పుట్టిన రోజుని పురస్కరించుకుని అభిమానులంతా సోషల్ మీడియా వేదికగా విషెస్ తెలియజేసారు. తన లుక్ కి సంబంధించిన పోస్టర్ రిలీజ్ చేసి జాన్వీకి శుభాంకాక్షలు తెలియజేసారు. ఇక జాన్వీ మాత్రం ఇదే రోజున తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఆమెతో పాటు సీనియర్ నటి మహేశ్వరి.. ప్రియుడు శిఖర్ పహారియా..ఓర్రి కూడా దర్శనం చేసుకున్నట్లు తెలుస్తోంది. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇందులో జాన్వీ కపూర్ లంగావోణీ ధరిం చింది. ప్రత్యేక దర్శనం అనంతరం జాన్వీ నడుచుకుంటూ వస్తుంటే అభిమానులు ఆమెని చూస్తు సర్ ప్రైజ్ ఫీలయ్యారు. ఆలయ వెలుపలకు వచ్చినా జాన్వీ కపూర్ తో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపించారు. సాధారణంగా తన సినిమా రిలీజ్ కి ముందు శ్రీవారిని తప్పక దర్శించుకుంటారు. ఈ ఏడాది జనవరిలో ఇప్పటికే ఓసారి దర్శనం చేసుకున్నారు. తాజాగా పుట్టిన రోజు కావడంతో దర్శనంకు వెళ్లింది. మంగళవారం రాత్రే ఆమె తిరుమల చేరుకున్నట్లు తెలుస్తోంది. జాన్వీ కపూర్ తెలుగులో జూనియర్ ఎన్టిఆర్‌తో కలసి హీరోయిన్‌గా నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇది పాన్ ఇండియా చిత్రం. అలాగే రామ్ చరణ్ 16వ సినిమాలోనూ ఈ అమ్మడినే హీరోయిన్ గా ఫైనల్ చేసారు. ఇక హిదీలో బడే మియాన్ చోటే మియన్‌లో నటిస్తోంది. ఇంకా అమ్మడి చేతిలో మరికొన్ని ప్రాజెక్ట్ లు ఉన్నాయి.

## ఫ్యామిలీ స్టార్‌ని గుంటూరు కారంతో లింక్..



విజయ్ దేవరకొండ- మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న 'ఫ్యామిలీ స్టార్' టీజర్ నిన్న రిలీజైంది. టీజర్‌కి అయితే సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఏప్రిల్ 5న సినిమా థియేటర్లలో రిలీజ్ కాబోతుంది.

'ఫ్యామిలీ స్టార్' టీజర్ ఇలా వచ్చిందో లేదో సోషల్ మీడియాలో తెగ పోస్టులు పెట్టేశారు ఫ్యాన్స్. ముఖ్యంగా విజయ్ దేవరకొండ ఫ్యామిలీ లుక్, లుంగీ కట్టుకొని రేషన్ షాప్‌కి వెళ్తున్న సీన్, రౌడీలను చితక్కొట్టే సన్నివేశాలు టీజర్‌లో హైలెట్‌గా ఉన్నాయి. ఇక ఏవండి అంటూ టీజర్ చివరిలో మృణాల్ ఠాకూర్ పిలిచే సీన్ అయితే ఫ్యాన్స్‌కి తెగ నచ్చేసింది. అయితే ఈ టీజర్‌ని కొంతమంది అద్భుతంగా ఎడిట్ చేశారు. ఒరిజినల్ వెర్షన్ కంటే ఇది ఇంకా బావుందంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. దీనిపై ఓ లుక్కేద్దాం.

గుంటూరు కారంతో... మహేశ్ బాబు నటించిన 'గుంటూరు కారం' సినిమా సంక్రాంతికి రిలీజై ఫర్వాలేదనిపించింది. ఈ సినిమాలో రమణ గాడి సాంగ్ తెగ ఫేమస్ అయింది. బ్యాక్ గ్రౌండ్‌లో ఈ మ్యూజిక్ వచ్చిన ప్రతి సారి థియేటర్లో విజిల్స్ పడ్డాయి. అయితే ఈ మ్యూజిక్‌ని ఫ్యామిలీ స్టార్ టీజర్‌కి పెట్టి ఎడిట్ చేసిన వీడియో ఒకటి వైరల్ అవుతోంది. సరిగ్గా ఆ లిరిక్స్‌కి తగ్గట్లుగా వీడియోని అదిరిపోయేలే ఎడిట్ చేశారు. ఇది ఫ్యాన్స్‌కి బీభత్సంగా నచ్చేసింది. విజయ్ ఫ్యాన్స్ అయితే గుంటూరు కారం ఒరిజినల్ కంటే ఈ వీడియోకే సాంగ్ బావుందంటూ కామెంట్లు పెడుతున్నారు. అసలు ఏం లింక్ చేసి ఎడిట్ చేశారయ్యా అంటూ షాకింగ్ ఎమోజీలు పెడుతున్నారు. గీత గోవిందం తర్వాతవిజయ్ దేవరకొండ- పరుశురాం కాంబోలో గతంలో వచ్చిన 'గీత గోవిందం' సినిమా బ్లాక్ బస్టర్ అయింది. అసలు అర్జున్ రెడ్డిలో చూసిన విజయ్ దేవరకొండను ఇలా ఫ్యామిలీ మ్యాన్‌గా గీత గోవిందంలో చూసి ఆడియన్స్ అవాక్కయ్యారు. అంత సాఫ్ట్‌గా హుందాగా ఆ పాత్రలో కనిపించాడు విజయ్. ఇప్పుడు మళ్లీ పరుశురాంతో అదే తరహా పాత్రలో విజయ్ కనిపిస్తుండటంతో ఫ్యాన్స్ గట్టిగానే నమ్మకం పెట్టుకున్నారు. ఈ చిత్రంతో మరో బ్లాక్ బస్టర్ కొడతామంటూ పోస్టులు పెడుతున్నారు. గీత గోవిందంలో మేడమ్ మేడమ్ అంటూ రష్మిక వెంట తిరుగుతూ విజయ్ చెప్పిన డైలాగ్ థియేటర్లలో గట్టిగా పేలింది. అలానే ఇప్పుడు మృణాల్.. విజయ్‌ను ఏవండి అంటూ టీజర్‌లో ప్రేమగా పిలవడం ఆడియన్స్‌కి బాగా కనెక్ట్ అయింది. నిజానికి టీజర్‌లో ఇదే మెయిన్ హైలెట్ అయింది. ఇక సినిమా ప్రమోషన్స్‌ను భారీగా ప్లాన్ చేసింది మూవీ టీమ్. ఫ్యామిలీ ఆడియన్స్‌ను థియేటర్లకి రప్పించేలా వినూత్నంగా ప్రమోషన్స్ చేయబోతు న్నారట. మరి టీజర్ లానే సినిమా కూడా ఆడియన్స్‌ను ఆకట్టుకుంటుందో లేదో చూడాలి.

## ఇదీ క్రేజ్ అంటే.. ఆ సినిమా ఫస్ట్ డే ఫస్ట్ షోకి రాజమౌళి

భాష ఏదైనా సరే ఒక సినిమా నచ్చితే వెంటనే మెచ్చుకుంటారు దర్శక ధీరుడు రాజమౌళి. ఈ విషయం చాలా సందర్భాల్లో ఆడియన్స్ చూసే ఉంటారు. అయితే తాజాగా ఓ సినిమాను ఫస్ట్ డే చూసేందుకు రాజమౌళి వెళు తున్నారు. మలయాళంలో సూపర్ సక్సెస్ అయిన 'ప్రేమలు' సినిమా తెలుగులో రిలీజ్ అవుతున్న సంగతి తెలిసిందే. రొమాంటిక్ కామెడీగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని తెలుగులో పెద్ద ఎత్తున మార్చిరిన రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే తెలుగులో కూడా ప్రమోషన్స్ గట్టిగానే చేశారు. అయితే తాజాగా ప్రేమలు సినిమా హైప్ డైరెక్టర్ రాజమౌళి కారణంగా డబుల్ అయింది. ఇంతకీ మేటర్ ఏంటంటే? ఫస్ట్ డే చూడటానికి.... ప్రేమలు సినిమాను ఫస్ట్ డేనే రాజమౌళి చూడబోతున్నారు. హైదరాబాద్‌లోని ప్రసాద్స్ మల్టీప్లెక్స్‌లో ఉదయం 11 గంటల 45 నిమిషాల షో చూసేందుకు రాజమౌళి వెళు తున్నారు. ఆయనతో పాటు పలువురు ప్రముఖులు కూడా ఈ స్క్రీనింగ్‌కి హాజరవుతున్నట్లు సమాచారం. ఈ సినిమా తెలుగు వెర్షన్‌ను రాజమౌళి తనయుడు ఎస్ఎస్ కార్తికేయ విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే.






గిరీష్ ఏడీ దర్శకత్వంలో వచ్చిన ఈ రొమాంటిక్ కామెడీలో నస్లెన్ కే గఫూర్, మమిత బైజు ప్రధాన పాత్రలు పోషించారు. ఇక శ్యామ్ మోహన్ ఎమ్, మీనాక్షి రవీంద్రన్, అఖిల భార్గవన్, అల్తాఫ్ సలీం, మాథ్యూ థామస్, సంగీత్ ప్రతాప్‌లు కీలక పాత్రల్లో కనిపించారు. విష్ణు విజయ్ ఈ చిత్రానికి మ్యూజిక్ ఇచ్చారు. 80 కోట్లుఫిబ్రవరి 9న మలయాళంలో రిలీజ్ అయిన ఈ చిన్న సినిమా భారీ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. 25 రోజుల్లో ఏకంగా రూ.80 కోట్ల వసూళ్లు సాధించింది. ఈ సినిమా హైదరాబాద్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కడం మరో విశేషం. దాదాపు 80 శాతం షూటింగ్ హైదరాబాద్ సిటీలో జరిగింది. పాజిటివ్ రివ్యూలు, మౌత్ టాక్‌తోనే ఈ చిత్రానికి థియేటర్లలో హౌస్ ఫుల్ షోలు పడ్డాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఈ చిత్రానికి వచ్చిన క్రేజ్ వేరే లెవల్. అసలు ఎక్కడ చూసినా ప్రేమలు గురించే కనిపించేది. ఆ రేంజ్‌లో సినిమా యూత్‌కి కనెక్ట్ అయింది. సినిమా మొదటి నుంచి శుభం కార్డు వరకూ ఆడియన్స్‌ను పూర్తిగా ఎంటర్‌టైన్ చేస్తూ ఫన్నీగా తెరకెక్కించారు డైరెక్టర్. ఇక ఇందులో కొన్ని సీన్లకి థియేటర్లలో జనాలు పడిపడి నవ్వుతున్నారు. ఇక తెలుగు వెర్షన్ డబ్బింగ్ కూడా ట్రెండింగ్‌కి తగ్గట్లుగానే చేశారు. ఇప్పటికే రిలీజైన తెలుగు ట్రైలర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే హైదరాబాద్ సిటీలో ప్రేమలు ఒరిజినల్ (మలయాళం) వెర్షన్ మల్టీప్లెక్స్‌ల్లో ఎప్పటి నుంచో ఆడుతుంది. ఇంత మంచి సినిమాను తెలుగు ప్రేక్షకులకి అందించాలని కార్తీకేయ కావాలని మరీ డబ్బింగ్ రైట్స్‌ను కొనుగోలు చేశారు.


## పూర్తి డిఫరెంట్‌గా సందీప్ రెడ్డి వంగా..

సందీప్ రెడ్డి వంగా ప్రస్తుతం స్పిరిట్ పనుల్లో ఉన్నాడు. స్పిరిట్ తరువాత యానిమల్ పార్క్ మీద ఫోకస్ పెడతాడు. ఇప్పుడు దొరికిన ఈ ఖాళీ టైంను సందీప్ రెడ్డి ఇలా దైవ భక్తిని చాటుకునేందుకు వాడుకున్నాడు. ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగా తిరుమల వెంకటేశ్వరుడ్ని దర్శించుకున్నాడు. సందీప్ రెడ్డి వంగా అంటే అందరికీ ఆ పైజామా, గడ్డం, జుట్టు గుర్తుకు వస్తుంటాయి. సందీప్ రెడ్డి వంగా ఎప్పుడూ బయట కనిపించినా అలానే కనిపిస్తాడు. క్లీన్ షేవ్ గానీ, ఇతర అవుట్ ఫిట్స్‌లో గానీ కనిపించడు. ఆ డైరెక్టర్ అంటే అదో మార్క్, బ్రాండ్‌లా మారిపోయింది. అలాంటి దర్శకుడిని పూర్తి డిఫరెంట్‌గా చూడాల్సి వచ్చింది ఇప్పుడు. ఈ డైరెక్టర్ ప్రస్తుతం తిరుమలలో ఉన్నాడు. శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకు న్నాడు. అక్కడే తలనీలాలు కూడా సమర్పించుకు న్నాడు. దీంతో పూర్తిగా గుండు బాస్ లుక్కులో మారిపోయాడు. సందీప్ రెడ్డి వంగాను ఒక్క క్షణం అలా చూస్తే గానీ గుర్తు పట్టలేనట్టుగా మారి పోయాడు. తిరుమలలో దర్శనం అనంతరం ఇలా కనిపించాడు సందీప్ రెడ్డి. అక్కడి మీడియాతో కూడా ముచ్చటించాడు. ప్రతీ ఏడాది వస్తుంటా నని, కానీ ఈ మధ్య చాలా గ్యాప్ వచ్చిందని చెప్పుకొచ్చాడు. నెక్ట్స్ స్పిరిట్ సినిమాను ప్రభాస్‌తో చేస్తున్నాను అంటూ తెలిపాడు. కానీ ఇతర అప్డేట్లు ఏమీ కూడా ఇవ్వలేదు.ఇలా తిరుమలలో గుండుతో కనిపించిన సందీప్ రెడ్డి వంగా కొత్త లుక్ మాత్రం ఇప్పుడు వైరల్ అవుతోంది. యానిమల్ సినిమాతో 800 కోట్లు కొల్లగొట్టిన సందీప్ రెడ్డి వంగా.. స్పిరిట్‌తో వెయ్యి కోట్లు కొల్లగొడతాడు అంటూ అభిమానులు ఫిక్స్ అయ్యారు. ఈ ఏడాదిలోనే స్పిరిట్ షూటింగ్ ప్రారంభం కానుందన్న సంగతి తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా తీసిన అర్జున్ రెడ్డి తెలుగులో కల్ట్ క్లాసిక్‌గా నిలిచింది. అదే కథను హిందీలో కబీర్ సింగ్‌గా తీస్తే 300 కోట్లు వచ్చాయి. ఇక యానిమల్ సినిమా అయితే అక్కడి రికార్డులను బద్దలు కొట్టేసింది. యానిమల్ పార్క్ నెక్ట్స్ లెవెల్లో ఉంటుందని, యానిమల్ కంటే రెట్టింపు ఉంటుందని సందీప్ వంగా అంచనాలు పెంచేసిన సంగతి తెలిసిందే.





## 9 భాషల్లో ఉపేంద్ర సినిమా రిలీజ్..



కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర టాలెంట్ గురించి అందరికీ తెలిసిందే. కేవలం నటుడిగానే కాకుండా డైరెక్టర్‌గా కూడా ఎన్నో సినిమాలు తీశారు. ఇక తాజాగా ఆయన స్వీయ దర్శకత్వంలో వస్తున్న 'యూఐ' మూవీ నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది.

దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత కన్నడ హీరో ఉపేంద్ర మళ్లీ మెగాఫోన్ పట్టుకున్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో యూఐ సినిమా వస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్, 'ట్రోల్' సాంగ్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో ఉపేంద్ర ఏదో వింత ప్రపంచాన్ని సృష్టించబోతున్నాడని ఫ్యాన్స్ గట్టిగా నమ్ముతున్నారు. ఇక వారి క్యూరియాసిటీని పెంచేస్తూ ఈ సినిమా గురించి ఓ క్రేజీ న్యూస్ వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని చాలా గ్రాండ్‌గా భారీ ఎత్తున రిలీజ్ చేయాలని ఉపేంద్ర భావిస్తున్నారు. ఐదు భారతీయ భాషలతో పాటు నాలుగు అంతర్జాతీయ భాషల్లో ఈ సినిమా రిలీజ్ కానుందట.ఫ్రెంచ్, స్పానిష్, జర్మన్, ఇటాలియన్ భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారట. ఈ మేరకు సోషల్ మీడియాలో తెగ వార్తలు వస్తున్నాయి. మరి దీనిపై ఉపేంద్ర ఏమైనా రియాక్ట్ అవుతారేమో చూడాలి. లహరి ఫిల్మ్స్, వీనస్ ఎంటర్‌టైనర్స్ బ్యానర్లపై జీ మనోహరన్, కేపీ శ్రీకాంత్ మద్దతుతో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రాన్ని సంగీతం అందిస్తున్నారు. ఇప్పటివరకూ తన కెరీర్‌లో 10కి పైగా సినిమాలను ఉపేంద్ర డైరెక్టర్ చేశారు. అలానే 60కి పైగా చిత్రాల్లో యాక్ట్ చేశారు. పలు సినిమా పాటలకి లిరిక్స్ కూడా రాశారు. ఇలా వైవిధ్యమైన తన టాలెంట్‌తో ప్రతిసారి ఏదో కొత్తగా ట్రై చేస్తూ ఉంటారు ఉపేంద్ర. గతంలో యూఐ చిత్రం గురించి చాలా ధీమాగా చెప్పారు ఉపేంద్ర. "చాలా ఏళ్ల తర్వాత యూఐ అనే సినిమాకి దర్శకత్వం వహిస్తున్నాను. నా స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ టేస్ట్ ఎలా ఉంటుందో ఆడియన్స్ చూస్తారు. నన్ను నమ్మండి ఒకవేళ మీకు ఈ సినిమా అర్థమైతే కనుక మీరే పెద్ద సూపర్‌స్టార్" అంటూ ఉపేంద్ర ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. కబ్జా... ఇక గతేడాది ఉపేంద్ర నటించిన పాన్ ఇండియా మూవీ 'కబ్జా' ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఆర్ చంద్రు దర్శకత్వం వహించిన ఈ చిత్రం తెలుగు, కన్నడ, మలయాళం, తమిళ్‌తో పాటు హిందీ భాషల్లో కలిపి 4000కు పైగా థియేటర్స్‌లో గ్రాండ్‌గా రిలీజ్ అయింది.

## కాజల్‌తో మిస్ బిహేవ్

హీరోయిన్ కాజల్ అగర్వాల్‌కి చేదు అనుభవం ఎదురైంది. హైదరాబాద్‌లోని ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కి వెళ్లిన కాజల్‌తో ఓ అభిమాని మిస్ బిహేవ్ చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఒక్కోసారి అభిమానులు చూపించే అత్యుత్సాహం వల్ల సెలబ్రిటీలు తెగ ఇబ్బంది పడుతూ ఉంటారు. ముఖ్యంగా హీరోయిన్లు కనిపిస్తే చాలు ఫ్యాన్స్ ఫొటోలు అంటూ ఊపిరాడనివ్వకుండా చేసేస్తారు. కొంతమంది ఆకతాయిలు అయితే మీద చేయి వేస్తూ ఎక్స్‌ట్రాలు చేసిన సందర్భాలు కూడా చాలానే ఉన్నాయి. తాజాగా హీరోయిన్ కాజల్ అగర్వాల్‌కి అదే పరిస్థితి ఎదురైంది. హైదరాబాద్‌లోని ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కి మంగళవారం గెస్టుగా వెళ్లింది కాజల్. బంజారాహిల్స్ రోడ్డు నెం.10లో ఓ ఫ్యాషన్ వస్త్ర షోరూంను ఆమె ప్రారంభించింది. కాజల్ వస్తుందని తెలియడంతో పెద్ద ఎత్తున అభిమానులు చేరిపోయారు. కాజల్‌తో పలువురు సెల్ఫీలు తీసుకునేందుకు దగ్గరికి వచ్చారు. కాజల్ కూడా నవ్వుతూ అందరికీ సెల్ఫీలు ఇచ్చింది. కానీ ఒక అభిమాని మాత్రం కాస్త ఎక్స్‌ట్రాలు చేశాడు. ఫొటో కోసం కాజల్ దగ్గరికి వచ్చి నడుంపై చేయి వేశాడు. దీంతో వెంటనే కాజల్ పక్కకి జరిగి ఏంటిది అంటూ షాకైంది. దీంతో వెంటనే బౌన్సర్లు అతడ్ని పక్కకి లాగేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక గతంలో కూడా ఒకసారి కాజల్‌కి ఇలాంటి అనుభవమే ఎదురైంది. ఇక ఇదే కార్యక్రమంలో తన ఫ్యాన్స్ గురించి చాలా గొప్పగా మాట్లాడింది కాజల్. మీ ఫ్యాన్స్ గురించి ఏం చెబుతారు అని అడిగిన ప్రశ్నకి "ఫ్యాన్స్ అందరికీ ఐ లవ్ యూ.. నాకు అభిమానులంటే వాళ్లు నా కుటుంబంతో సమానం. మీరంతా నా మనసుకి ఎప్పుడూ చాలా దగ్గరగా ఉంటారు" అంటూ కాజల్ చెప్పుకొచ్చింది. ఇక కెరీర్ విషయానికొస్తే గతేడాది 'భగవంత్ కేసరి' సినిమాతో ఆడియన్స్‌ను పలకరించింది కాజల్. నందమూరి బాలకృష్ణ నటించిన ఈ చిత్రంలో ఓ కీలక పాత్రలో మెరిసింది ఈ బ్యూటీ. ఇక ప్రస్తుతం కాజల్ చేతిలో శంకర్ డైరెక్షన్‌లో వస్తున్న ఇండియన్ 2 చిత్రం ఉంది. కమల్ హాసన్ భారతీయుడు సినిమాకి సీక్వెల్‌గా ఈ చిత్రం వస్తున్న సంగతి తెలిసిందే. ఒకప్పుడు టాలీవుడ్ టూ బాలీవుడ్ స్టార్ హీరోలు అందరితో యాక్ట్ చేసి మెప్పించింది కాజల్. అయితే 2020లో బిజినెస్ మ్యాన్ గౌతమ్‌ని పెళ్లి చేసుకొని తర్వాత ఓ బిడ్డకి తల్లి అయింది. దీంతో సినిమాలకి కాస్త బ్రేక్ ఇచ్చింది. కానీ ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది కాజల్. ప్రస్తుతం కాజల్ లేటెస్ట్ పిక్స్ చూసిన ఫ్యాన్స్ ఒకప్పటి కాజల్ ఈజ్ బ్యాక్ అంటూ కామెంట్లు పెడుతున్నారు.

## సాయం కోరితే చేయలేదు


శివాజీ తెలుగుదేశం పార్టీకి చంద్రబాబు నాయుడుకి వీర విధేయుడు. ఆపరేషన్ గరుడ అంటూ పసుపు పార్టీ సైనికుడిగా అప్పట్లో హాట్ టాపిక్ అయ్యారు శివాజీ. ఇక సమైఖ్యాంధ్ర ఉద్యమంలోనూ గట్టిగానే స్వరం వినిపించాడు శివాజీ. అయితే బిగ్ బాస్‌కి ముందు.. శివాజీ తెలుగుదేశం పార్టీకి వీర విధేయుడిగానే ఉన్నారు. ఇక బిగ్ బాస్ తరువాత.. శివాజీ రావడం.. చంద్రబాబుని కలవడం.. అతనికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం.. శివాజీ అసెంబ్లీలో అధ్యక్షా అనేయడం.. ఇలా చాలా గాలి వార్తలు వచ్చాయి. నిజానికి బిగ్ బాస్‌కి వెళ్లే ముందు వరకూ కూడా.. వైసీపీ పార్టీపై విమర్శలు గుప్పించి.. తెలుగుదేశం పార్టీని నెత్తిన పెట్టుకునే వారు శివాజీ. కానీ.. బిగ్ బాస్ తరువాత శివాజీ స్వరం మారింది. ఏదో అనుకుంటే ఏదో జరిగింది అన్నట్టుగా.. బిగ్ బాస్‌కి వెళ్లడానికి ముందు శివాజీ మాట్లాడిన మాటలకు.. బిగ్ బాస్ తరువాత మాట్లాడిన మాటలకు పొంతన లేదు. ముందుగా జనసేన-టీడీపీ పొత్తు గురించి శివాజీ ఏమన్నారంటే.. 'జనసేన వల్ల టీడీపీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందా? అంటే.. క్లియర్‌గా చెప్తున్నా.. సెంట్రల్ ఎలక్షన్ కమీషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా గత ఎన్నికల్లో 16 నియోజక వర్గాల్లో జనసేన వల్ల టీడీపీ ఓడిపోయింది. రానున్న ఎన్నికల్లో ప్రజల చేతిలో వైసీపీ ప్రభుత్వం ఓడిపోతుంది.

# ప్రపంచ వ్యాప్తంగా బంగారం ధరలు పెరగడానికి కారణం ఇదేనా?



దేశంలో పసిడి పరుగులు పెడుతోంది. ఇలాగే కొనసాగితే ఈ ఏడాది పది గ్రాముల బంగారం రూ.70వేలు దాటే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అదే సమయంలో పసిడి ధరల మార్పులకు గల కారణాల్ని అన్వేషిస్తున్నారు నిపుణులు. మార్చి నెల ప్రారంభం నుంచి గత గురువారం వరకు పసిడి ధర రూ. 2,700 కంటే ఎక్కువ పెరిగింది. దీంతో మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ.65,298కి ఎగబాకింది. అయితే ఇలా ఊహించని విధంగా బంగారం ధరలు పెరగడానికి ఈ ఏడాది జూన్‌లో ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం తెలుస్తోంది. ఈ వార్తల నేపథ్యంలో మదుపుర్లు పసిడిపై పెట్టుబడులు పెడుతున్నారు. లాభాల్ని గడిస్తున్నారు. ఈ అంచనా ప్రకారం.. జాతీయ,అంతర్జాతీయ మార్కెట్లలో స్టాక్ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం మదుపర్ల సెంటిమెంట్‌ను బలహీనపరిచింది ఇది బంగారం ధరల పెరుగుదలకు మరింత ఆజ్యం పోసింది. ఈ సందర్భంగా .. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు,ఆర్థిక రంగంలో అనిశ్చితి మధ్య ఈ సంవత్సరం బంగారం పెరుగుదల ధోరణి కొనసాగుతుందని మేము విశ్వసిస్తున్నాం. ఈక్విటీ మార్కెట్లు క్రమంగా ఖరీదైనవిగా మారుతున్నందున పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను బంగారం వైపుకు మళ్లించవచ్చు అని క్వాంటమ్ ఏఎంసీ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ చిరాగ్ మెహతా అన్నారు.

# రిలయన్స్‌తో డీల్..
## మా సంస్థకు మేలు చేస్తుంది



**న్యూఢిల్లీ :** భారత్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో కుదిరిన ఒప్పందం రెండు సంస్థలకు లాభాన్ని చేకూర్చుతుందని వాల్ట్ డిస్నీ సీఈవో బాబ్ ఐగర్ తెలిపారు. ఈ ఒప్పందం వినోద రంగంలో ఒక పెద్ద సంస్థ ఏర్పాటుకు అవకాశం కల్పించడంతోపాటు మార్కెట్‌లో అగ్రస్థానంలో నిలబెడుతుందన్నారు. మోర్గాన్ స్టాన్లీ ఇన్వెస్టర్స్ సదస్సుల్లో పాల్గొన్న ఆయన విలీనంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ’21 సెంచరీ ఫాక్స్ కొనుగోలు తర్వాత భారత్‌లో మా సంస్థ పెట్టుబడులు పెట్టింది. దీంతో దేశంలోని అతిపెద్ద మీడియా సంస్థల్లో మేం ఒకరిగా ఉన్నాం. ప్రపంచంలోనే అధిక జనాభా కలిగిన దేశం కావడంతో భారత్‌లో కొనసాగాలని ఆశిస్తున్నాం. కానీ, అందుకు మార్కెట్లో కొన్ని సవాళ్లు అధిగమించాలి. ఈ క్రమంలోనే రిలయన్స్‌తో ఒప్పందం చేసుకునే అవకాశం లభించింది. అతిపెద్ద మీడియా సంస్థలో వాటాను సొంతం చేసుకోవడం ద్వారా మార్కెట్‌లో రెండు సంస్థలు అగ్రస్థానంలో ఉంటాయి. రిలయన్స్‌తో భాగస్వామ్యం మాకు ఎంతో మేలు చేస్తుంది. దాంతోపాటు నష్ట భయం తగ్గుతుంది’’ అని ఐగర్ వ్యాఖ్యానించారు.రిలయన్స్ – వాల్ట్ డిస్నీల ఒప్పందం విలువ రూ.70,352 కోట్లు. ఈ మొత్తంతో ఇరు సంస్థలు జాయింట్ వెంచర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి. ఇందులో భాగంగా రిలయన్స్ సంస్థ సంయుక్త సంస్థలో రూ.11,500 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. దీంతో స్టార్ ఇండియా నుంచి ఎనిమిది భాషల్లో 70 ఛానళ్లు, రిలయన్స్‌కు చెందిన వయాకామ్ 18 నుంచి 38 ఛానళ్లు కలిపి మొత్తం 120 టెలివిజన్ ఛానళ్లు ఒకే గొడుకు కిందకు రానున్నాయి. ఇవి కాకుండా డిస్నీ హాట్‌స్టార్, జియోసినిమా పేరుతో రెండు స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లు ఉండనున్నాయి. ఈ మీడియా వెంచర్‌కు ముకేశ్ అంబానీ సతీమణి నీతా అంబానీ ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. వాల్ట్ డిస్నీ మాజీ ఎగ్జిక్యూటివ్ ఉదయ్ శంకర్ వైస్ ఛైర్మన్‌గా ఉంటారు. 21 సెంచరీ ఫాక్స్ కొనుగోలు తర్వాత డిస్నీం హాట్‌స్టార్ సంస్థ 2020లో భారత్‌లోకి అడుగుపెట్టింది. ఐపీఎల్, ప్రపంచకప్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకుని వాటి ప్రసారాలతో సబ్‌స్క్రైబర్ల సంఖ్యను గణనీయంగా పెంచుకుంది. 2023-27 వరకు డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను గతేడాది రిలయన్స్‌కు చెందిన జియో సినిమా సొంతం చేసుకుంది. ఇవి కాకుండా డిస్నీ హాట్‌స్టార్, జియోసినిమా పేరుతో రెండు స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లు ఉండనున్నాయి. ఈ మీడియా వెంచర్‌కు ముకేశ్ అంబానీ సతీమణి నీతా అంబానీ ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. వాల్ట్ డిస్నీ మాజీ ఎగ్జిక్యూటివ్ ఉదయ్ శంకర్ వైస్ ఛైర్మన్‌గా ఉంటారు.

# పదేళ్లలో 21 రెట్లు పెరిగిన మొబైల్ ఫోన్ల తయారీ విలువ

న్యూఢిల్లీ: భారత్‌లో మొబైల్ ఫోన్ల తయారీ విలువ పదేళ్లలో 21 రెట్లు పెరిగి రూ.4.1 లక్షల కోట్లకు చేరినట్లు ‘ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ వెల్లడించింది. ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహకాల పథకం వంటి ప్రభుత్వ విధానాలు.. దేశీయంగా తయారీ చేపట్టేందుకు అంతర్జాతీయ సంస్థలకు ఉపకరించాయని తెలిపింది.దేశీయ గిరాకీలో 97 శాతం మొబైల్ ఫోన్లు స్థానికంగానే తయారవుతున్నాయని ఐసీఈఏ తెలిపింది. 2023-24లో ఇక్కడ ఉత్పత్తి అయిన వాటిలో 30 శాతం ఎగుమతి కోసమేనని వెల్లడించింది. 2014-15లో రూ.18,900 కోట్లుగా ఉన్న ఫోన్ల తయారీ విలువ 2023-24 నాటికి రూ.4,10,000 కోట్లకు చేరినట్లు తెలిపింది. 2015 ఆర్థిక సంవత్సరంలో మొబైల్ ఫోన్ల ఎగుమతుల విలువ రూ.1,556 కోట్లు మాత్రమేనని పేర్కొంది. 2023-24 చివరకు ఆ విలువ రూ.1.20 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా వేసింది. అంటే దశాబ్ద కాలంలో 7,500 శాతం పెరిగినట్లని వివరించింది. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతులు పెరగడంలో యాపిల్, శాంసంగ్ కీలక పాత్ర పోషించాయని తెలిపింది. యూకే, నెదర్లాండ్స్, ఆస్ట్రియా, ఇటలీ, పశ్చిమాసియా, ఉత్తర, దక్షిణ అమెరికా మార్కెట్లకు అధికంగా ఎగుమతి అవుతున్నట్లు వెల్లడించింది. భారత్ నుంచి అత్యధికంగా ఎగుమతి అవుతున్న వస్తువుల జాబితాలో మొబైల్ ఫోన్లు ఐదో స్థానానికి చేరాయని పేర్కొంది.2017 మేలో మొబైల్ ఫోన్ల దేశీయ తయారీని ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం ‘దశలవారీ తయారీ కార్యక్రమం’ని ప్రకటించింది. దీంతో భారత్‌లో ఒక బలమైన స్వదేశీ మొబైల్ తయారీ వ్యవస్థ నిర్మితమైంది. 2014లో కేవలం రెండు మొబైల్ ఫోన్ ఫ్యాక్టరీలు మాత్రమే ఉండగా.. ఇప్పుడు ప్రపంచంలో భారత్ రెండో అతిపెద్ద మొబైల్ తయారీ దేశంగా అవతరించింది. మరోవైపు



పీఎల్ఐ వల్ల ఎలక్ట్రానిక్స్ తయారీకి భారత్ ప్రధాన కేంద్రంగా మారింది. ఈ పథకం వల్ల అంతర్జాతీయ స్థాయి కంపెనీలైన ఫాక్స్‌కాన్, పెగాట్రాన్, రైజింగ్ స్టార్, విస్ట్రాన్ వంటి కంపెనీలు భారత్‌లో తయారీ కేంద్రాలను ఏర్పాటు చేశాయి. మరోవైపు శాంసంగ్ నోయిడాలో రెండో అతిపెద్ద తయారీ ప్లాంట్‌ను నిర్వహిస్తోంది.

# మంచులా కరిగిపోతున్న సంపద..
## మస్క్‌కు దెబ్బ మీద దెబ్బ



**న్యూఢిల్లీ :** ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలి స్థానం కోల్పోయిన టెస్లా సీఈఓ ఎలోన్ మస్క్ సంపద మంచులా కరిగిపోతుంది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు సుమారు 40 బిలియన్ డాలర్ల సంపదను కోల్పోయినట్లు బ్లూంబెర్గ్ బిలియనీర్ ఇండెక్స్ తెలిపింది. బ్లూంబెర్గ్ బిలియనీర్ ఇండెక్స్ ప్రకారం.. అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ ధనవంతుల జాబితాలో తొలిస్థ్థానంలో ఉన్న మస్క్‌ను అదిగమించారు. అయితే, స?ల్ప వ్యవధిలో 198 బిలియన్ డాలర్లతో రెండో స్థానానికి పడిపోయారు. లగ్జరీ వస్తువుల కంపెనీ ఎల్‌వీఎంహెచ్ ఛైర్మన్, సీఈవో బెర్నార్డ్ ఆర్నాల్ట్ 201 బిలియన్ డాలర్లతో ప్రపంచంలోని అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానాన్ని దక్కించుకున్నారు. నిన్న మొన్నటి వరకు తొలిస్థానంలో ఉన్న మస్క్ ఏకంగా 108 బిలియన్ డాలర్లతో మూడో స్థానానికి పడిపోవడం విశేషం. మస్క్ అపరకుబేరుల స్థానం నుంచి పడిపోవడానికి, ఆయన సంపద మంచులా కరిగిపోవడానికి టెస్లా షేర్లే కారణం. టెస్లాలో మస్క్‌కు 21 శాతం వాటా ఉంది. టెస్లా ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాలు పెరిగితే పెట్టుబడిదారులు ఆ కంపెనీలో ఇన్వెస్ట్ చేస్తారు. ఫలితంగా షేర్ల ధరలు అమాంతం పెరుగుతాయి. బిజినెస్ టైకూన్ సంపద సైతం పెరుగుతుంది. అదే టెస్లా కంపెనీపై ప్రతి కూల ప్రభావం ఏర్పడితే.. మస్క్ సంపదపై పడుతుంది. తాజాగా ఇదే జరిగింది. ఈ నెల ప్రారంభంలో చైనాలోని షాంఘైలో టెస్లా కార్ల అమ్మకాలు తగ్గినట్లు టెస్లా రిపోర్ట్‌ను విడుదల చేసింది. మరోవైపు యూరప్‌లోని బెర్లిన్ ప్రాంతంలో ఉన్న టెస్లా గిగా ఫ్యాక్టరీ సమీపంలో అల్లరి మూకలు కాల్పులు తెగబడ్డాయి. దీంతో భద్రత దృష్ట్యా.. మార్చి 17 వరకు కరెంట్ సరఫరా నిలిపివేసింది. టెస్లా కార్లలో వినియోగించే ఉత్పత్తుల తయారీని తాత్కాలికంగా నిలిపివేస్తూ మస్క్ నిర్ణయం తీసుకున్నారు. దీనికి తోడు టెస్లా సంస్థ సీఈఓగా ఉన్న ఎలోన్ మస్క్ 2018లో అన్నీ రకాల ప్రయోజనాల్ని కలుపుకుని 55 బిలియన్ డాలర్ల వేతనాన్ని తీసుకుంటున్నాడు. మస్క్‌కు అంత వేతనం అవసరమా అంటూ టెస్లా పెట్టుబడిదారుల్లో ఒకరైన రిచర్డ్ టోర్నెట్టా.. డెలావర్ కోర్టును ఆశ్రయించారు.

# ఎస్బీఐ నుంచి బెస్ట్ ఎఫ్‌డీ స్కీమ్స్ ఇవే....


సాధారణంగా మనందరికీ ఎక్కువగా తెలిసిన పొదుపు మార్గం ఫిక్స్ డ్ డిపాజిట్లు. వీటిలో సొమ్మును డిపాజిట్ (ఎఫ్ డీ) చేయడం ద్వారా నిర్ణీత కాలానికి వడ్డీతో కలిసి కొంత మొత్తం అందుతుంది. అయితే ఎఫ్ డీలపై అన్ని బ్యాంకులు ఒకే వడ్డీరేటు ఇవ్వవు. అందువల్లనే సురక్షితమైన బ్యాంకుతో పాటు, అధిక వడ్డీరేటు ఇచ్చే బ్యాంకులను ఎంచుకోవాలి. ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్ల లోని బ్యాంకులన్నీ ప్రజల నుంచి ఎఫ్ డీలను ఆహ్వానిస్తాయి. ఈ నేపథ్యంలో దేశంలోని అతి పెద్ద రుణదాత అయిన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా(ఎస్బీఐ)లో ఎఫ్ డీ పథకాలు, వాటికి ఇస్తున్న వడ్డీరేట్లను తెలుసుకుందాం.. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్ బీఐ) నూతన ఫిక్స్ డ్ డిపాజిట్ (ఎఫ్డీ) పథకాన్ని ప్రారంభించింది. దాని పేరు అమృత్ కలాష్ స్పెషల్ ఎఫ్‌డీ. ఇందులో వేసిన డిపాజిట్లకు సాధారణ ఎఫ్‌డీలకు ఇచ్చే వడ్డీ కంటే ఎక్కువ వస్తుంది. సీనియర్ సిటిజన్లకు మంచి అవకాశం. ఈ పథకంలో పెట్టుబడి పెట్టుబడి పెట్టడానికి ప్రజలను ఆహ్వానిస్తోంది. ఈ గడువును అనేక సార్లు పొడిగించుకుంటూ వచ్చింది. ప్రస్తుతం మార్చి 31 వరకూ అవకాశం ఉంది. ఎస్ బీఐ ప్రవేశపెట్టిన ఈ పథకం సీనియర్ సిటీజన్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. సాధారణ ఎఫ్ డీలపై వడ్డీ కంటే ఎక్కువగా ఇవ్వడం వీరికి ప్రయోజనం కలిగిస్తుంది. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడానికి ఈనెలాఖరు వరకూ మాత్రమే గడువు ఉంది. సమీపంలోని ఆ బ్యాంకు శాఖలను సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చు. వడ్డీ రేటు ఇలా.. అమృత్ కలాష్ ఎఫ్ డీ పథకంలో డిపాజిట్లకు వడ్డీ రేటు అధికంగానే ఉంది. 400 రోజుల కాలవ్యవధికి చేసిన డిపాజిట్లపై సుమారు 7.10 శాతం వడ్డీని అందిస్తుంది.




ఈ వడ్డీ రేటు ఎస్ బీఐ సాధారణ ఎఫ్ డీ రేటు కంటే ఎక్కువ. సీనియర్ సిటిజన్లు సంవత్సరానికి 7.60 శాతం వడ్డీని పొందుతారు. ఈ పథకంలో సీనియర్ సిటిజన్ల తో పాటు మామూలు ఖాతాదారులు కూడా పెట్టుబడి పెట్టవచ్చు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్ బీఐ) నూతన ఫిక్స్ డ్ డిపాజిట్ (ఎఫ్డీ) పథకాన్ని ప్రారంభించింది. దాని పేరు అమృత్ కలాష్ స్పెషల్ ఎఫ్‌డీ. ఇందులో వేసిన డిపాజిట్లకు సాధారణ ఎఫ్‌డీలకు ఇచ్చే వడ్డీ కంటే ఎక్కువ వస్తుంది. సీనియర్ సిటిజన్లకు మంచి అవకాశం.

ఈ పథకంలో పెట్టుబడి పెట్టుబడి పెట్టడానికి ప్రజలను ఆహ్వానిస్తోంది. ఈ గడువును అనేక సార్లు పొడిగించుకుంటూ వచ్చింది. ప్రస్తుతం మార్చి 31 వరకూ అవకాశం ఉంది. అమృత్ కలాష్ ఎఫ్ డీ పథకంలో డిపాజిట్లకు వడ్డీ రేటు అధికంగానే ఉంది. 400 రోజుల కాలవ్యవధికి చేసిన డిపాజిట్లపై సుమారు 7.10 శాతం వడ్డీని అందిస్తుంది. ఈ వడ్డీ రేటు ఎస్ బీఐ సాధారణ ఎఫ్ డీ రేటు కంటే ఎక్కువ.

# ఫ్రాన్స్ మార్కెట్‌లోకి టీవీఎస్ మోటార్స్!



**న్యూఢిల్లీ :** భారత్‌కు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ టీవీఎస్ మోటార్స్ ఫ్రాన్స్ మార్కెట్లోకి లోకి ప్రవేశించింది. ఆ దేశానికి చెందిన జ్యూరిచ్ కేంద్రంగా పని చేస్తున్న ఎమిల్ ఫ్రే సంస్థతో టీవీఎస్ మోటార్స్ ఒప్పందం చేసుకుంది.వంద సంవత్సరాల చరిత్ర ఉన్న ఈ సంస్థ యూరోప్‌లోనే అతి పెద్ద ఆటో మొబైల్ దిగుమతిదారు, పంపిణీదారుగా ఉంది. ఈ సంస్థ టీవీఎస్‌కు చెందిన పలు టూ వీలర్స్‌ను యూరోప్ మార్కెట్లో విక్రయించనుంది. యూరోపియన్ మార్కెట్‌లో టీవీఎస్ మోటార్స్ ఉత్పత్తులు ప్రవేశిస్తాయని ఈ ఒప్పందంపై మాట్లాడుతూ టీవీఎస్ మోటార్స్ ప్రెసిడెంట్ మోహన్ మిశ్రా చెప్పారు. ఫ్రాన్స్ మార్కెట్‌లో అపాచీ ఆర్‌ఆర్ 310, అపాచీ ఆర్‌టీఆర్ 310, రోనిన్, విద్యుత్ స్కూటర్ ఐక్యూబ్ ఎస్, టీవీఎస్ ఎక్స్‌తో పాటు మరో స్కూటర్ ఎన్‌టార్క్ కూడా అందుబాటులో ఉంటాయి. ఈ మోడల్ బైక్‌లు, స్కూటర్లకు యూరోప్ ఆమోదం అభించింది. ఫ్రాన్స్‌లో జరిగిన లాంచింగ్ కార్యక్రమంలో కంపెనీ తన ఉత్పత్తులను ప్రదర్శించింది. టీవీఎస్ మోటార్స్ 80 దేశాలకు తన ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. ప్రధానంగా ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలకు చాలా కాలంగా టీవీఎస్ మోటార్ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. తాజాగా కంపెనీ యూరోప్ మార్కెట్‌లోకి ప్రవేశించింది.

# టెస్లా కోసం నిబంధనలు మార్చలేం




**న్యూఢిల్లీ :** అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా కోసం భారత్ నిబంధనల్లో మార్పులు చేయబోదని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎలక్ట్రిక్ వాహనాల తయారీదారులు భారత్‌లో ప్లాంట్లు నెలకొల్పేందుకు అనుకూలంగా కేంద్రం చట్టాలను రూపొందించిందని చెప్పారు. చాలా కాలంగా భారత మార్కెట్లోకి అడుగుపెట్టాలని భావిస్తున్న టెస్లా సంస్థ.. దిగుమతి సుంకంలో రాయితీ కోరుతోంది. అయితే, ఇతర కంపెనీలకు ఇవ్వని ప్రాధాన్యం టెస్లాకు మాత్రమే ఇవ్వడం సమంజసం కాదని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. తాజాగా దీనిపై పీయూష్ గోయల్ మరోసారి స్పష్టత ఇచ్చారు. “ఈవీల ప్రాధాన్యాన్ని ప్రభుత్వం గుర్తించింది. వాటితో కాలుష్యం, చమురు దిగుమతులు తగ్గుతాయి. పర్యావరణానికి మేలు జరుగుతుంది. ఇందుకోసం ఏదో ఒక కంపెనీకి అనుకూలంగా నిబంధనల్లో మార్పులు చేయలేం. యూరప్ సహా అమెరికా, జపాన్, దక్షిణ కొరియాలకు చెందిన సంస్థలతో పలు అంశాల్లో చర్చలు జరుపుతున్నాం. భారత్‌లో పెట్టుబడి పెట్టే సంస్థలు తమ డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేసే స్వేచ్ఛ ఉంటుంది. అయితే, వాటికనుగుణంగా ప్రభుత్వం తప్పనిసరిగా నిర్ణయం తీసుకుంటుందని భావించకూడదు. భవిష్యత్తులో అతిపెద్ద ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కేంద్రంగా మారే సత్తా భారత్‌కు ఉంది. ఇది మన ఆర్థిక వ్యవస్థకు బలాన్ని చేకూరుస్తుంది”అని గోయల్ తెలిపారు.

## ఓబీసీ ఓట్లపై బిజెపి కన్ను..

# ముఖ్యమంత్రి మార్పు వెనుక కారణాలు ఎన్నో



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు ముందు హర్యానాలో నాయకత్వం మార్పు ద్వారా బిజెపి ఒక దెబ్బకు రెండు పిట్టలు అన్న సందేశాన్ని పంపించింది. హర్యానా ఉప ముఖ్యమంత్రిగా ఉన్న జననాయక్ జనతా పార్టీ (జెజెపి) నాయకుడు దుష్యంత్ చౌతాలాను పదవి నుంచి తప్పించడంలో బిజెపి తన పంతాన్ని నెగ్గించుకుంది. హర్యానాలో లోక్‌సభ సీట్ల పంపకంలో బిజెపి, జెజెపికి మధ్య విభేదాలు తలెత్తాయి. రాష్ట్రంలోని మొత్తం 10 లోక్‌సభ స్థానాల నుంచి పోటీ చేయాలని బిజెపి భావిస్తోంది. అయితే 2019 ఎన్నికల్లో ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయిన జెజెపి తమకు ఈసారి కనీసం 2 స్థానాలైనా కేటాయించాలని గట్టిగా పట్టుపట్టింది. జెజెపితో తెగతెంపులు చేసుకోవడం, దుష్యంత్ చౌతాలాను మంత్రి మండలి నుంచి తప్పించడం వల్ల జాట్ల జనాభా అధికంగా ఉన్న హర్యానాలో తమ విజయావకాశాలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని ముందే పసిగట్టిన బిజెపి అనేక జాగ్రత్తలు తీసుకుంది. ఓబిసి నాయకుడైన సైనీని ఖట్టర్ స్థానంలో నియమించి జాట్లకు చెందని బలమైన వర్గాల మద్దతును కూడగట్టుకోవాలని నిర్ణయించింది. చౌదరి బీరేంద్ర సింగ్ కుమారుడు, హిసర్‌కు చెందిన బిజెపి ఎంపి బ్రిజేంద్ర చౌదరి గత వారం కాంగ్రెస్‌లో చేరడం కూడా ముఖ్యమంత్రి మార్పునకు కారణాలలో ఒకటని వర్గాలు తెలిపాయి. హర్యానా జనాభాలో 20 శాతం మంది జాట్లు ఉన్నారు. మిగిలిన 80 శాతం మందిలో ఇతర కులాలవారు ఉన్నారు.

# ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరోసారి గడువు పెంపు




న్యూఢిల్లీ : ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకోడానికి కేంద్రం ఇచ్చిన గడువు మార్చి 14తో ముగియనుండడంతో మరో మూడు నెలలు గడువు పొడిగిస్తూ భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యుఐడిఎఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈమేరకు ఉడాయ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. దీంతో జూన్ 14 వరకు ఉచితంగా ఆధార్‌లో మార్పులు చేసుకోవచ్చు. మొదట 2023 మార్చి 15 వరకు ఉన్న గడువును డిసెంబర్ 14 వరక పొడిగించింది. తరువాత 2024 మార్చి 14 వరకు అప్‌డేట్ చేసుకోడానికి అవకాశం కల్పించింది. తాజాగా మరోసారి గడువు తేదీని పొడిగించింది. ఆధార్ అప్‌డేట్ కోసం ప్రజల నుంచి విశేష స్పందన వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఉడాయ్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయిన వారు తమ డెమోగ్రఫిక్ వివరాలు అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. అందుకోసం ఉడాయ్ వెబ్‌సైట్ లోకి లాగిన్ అయ్యి లేటెస్ట్ గుర్తింపు కార్డు, అడ్రస్ వివరాలను సబ్మిట్ చేయాలి. రేషన్ కార్డు, ఓటర్ ఐడీ, కిసాన్ ఫోటో పాస్‌బుక్, పాస్‌పోర్టు వంటివి గుర్తింపు, చిరునామా రెండింటికీ ధ్రువీకరణ పత్రాలుగా వినియోగించుకోవచ్చు. టీసీ, మార్క్‌షీట్, పాన్/ ఇప్యాన్ , డ్రైవింగ్ లైసెన్స్ వంటివి గుర్తింపు ధ్రువీకరణ పత్రంగా ఉపయోగపడతాయని తెలిపిందిఇ. విద్యుత్, నీటి, గ్యాస్, టెలిఫోన్ బిల్లులను (మూడు నెలలకు మించని) చిరునామా ధ్రువీకరణ పత్రంగా వినియోగించుకోవచ్చని ఉడాయ్ పేర్కొంది. ఉచిత సేవలు ' మై ఆధార్ పోర్టల్ ' ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలియజేసింది.

# ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం డైనింగ్ బ్లాక్: ఓయూ విసి రవీందర్




హైదరాబాద్: ఇంజినీరింగ్ విద్యార్థులకోసం నిర్మించిన డైనింగ్ బ్లాక్‌ను ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య దండెబోయిన రవీందర్ యాదవ్ ప్రారంభించారు. 4వేల 596 చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మించిన ఈ భవనంలో ఒకేసారి 237 మంది విద్యార్థులు కూర్చుని భోజనం చేసే విధంగా రూ. 39.5 కోట్ల వ్యయంతో 500 మంది విద్యార్థులకు సరిపోయే హాస్టల్ భవన నిర్మాణం కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తుందని తెలిపారు. మూడు అంతస్థుల్లో 1.59 ఎకరాల్లో133 గదులతో ఈ హాస్టల్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న హాస్టళ్ల నిర్మాణం పూర్తి అయి-తే మరో 20 ఏళ్ల వరకు విద్యార్థుల వసతికి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.లక్ష్మీనారాయణ, ఓఎస్డీ ప్రొఫెసర్ బి. రెడ్యానాయక్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ తో పాటు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి. చంద్రశేఖర్, ప్రొఫెసర్ మంగు, ఇంజినీరింగ్ కళాశాల వసతి గృహాల వార్డన్లు ఆయా విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హైకోర్టుకు ఎందుకు వెళ్లలేదు?



న్యూఢిల్లీ: తమను అనర్హులుగా ప్రకటిస్తూ అసెంబ్లీ స్పీకర్ జారీచేసిన ఉత్తర్వులను హైకోర్టులో ఎందుకు సవాలు చేయలేదని హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ఆరుగురు కాంగ్రెస్ తిరుగుబాటు ఎమ్మెల్యేలను మంగళవారం సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినందుకు వారిపై అసెంబ్లీ స్పీకర్ అనర్హత వేటు వేశారు. బడ్జెట్‌పై జరిగే ఓటింగ్‌లో పాల్గొనాలని తాము జారీచేసిన విప్‌ను ధిక్కరించినందుకు తమ పార్టీకి చెందిన ఆరుగురు తిరుగుబాటు ఎమ్మెల్యేలపై చర్యలు కోరుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఫిర్యాదుపై హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ కుల్దీప్ సింగ్ పఠానియా ఫిబ్రవరి 29న వారిని అనర్హులుగా ప్రకటించారు. స్పీకర్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ తిరుగుబాటు ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్ మంగళవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. పిటిషనర్ల తరపున వాదించాల్సి ఉన్న సీనియర్ అడ్వకేట్ హరీష్ సాల్వే నేడు రాలేకపోయారని, ఈ కారణంగా ఈ కేసు విచారణను మార్చి 15 లేదా మార్చి 18వ తేదీకి వాయిదా వేయాలని మరో న్యాయవాది కోరారు. దీనిపై జస్టిస్ ఖన్నా స్పందిస్తూ అసలు హైకోర్టుకు ఎందుకు వెళ్లలేదో ముందు సమాధానం చెప్పండి అని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన కారణాలను పిటిషనర్లు తమ పిటిషన్‌లో వివరించారని, వారు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారని న్యాయవాది తెలుపగా అదేమీ ప్రాథమిక హక్కు కాదని న్యాయమూర్తి అన్నారు. ఇదో అరుదైన కేసని, ఎమ్మెల్యేలలపై 18 గంటల్లోనే స్పీకర్ అనర్హత వేటు వేశారని న్యాయవాది తెలియచేశారు. ఈ కేసు తదుపరి విచారణను మార్చి 18వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.రాష్ట్ర స్పీకర్ పఠానియాతోపాటు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి హర్షవర్ధన్ చౌదరి, ఇతరులను పిటిషనర్లు తమ పిటిషన్‌లో ప్రతివాదులుగా చేర్చారు. ఫిబ్రవరి 27న జరిగిన రాజ్యసభ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి హర్ష్ మహాజన్‌కు అనుకూలంగా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఈ ఆరుగురు కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేలు రాష్ట్ర బడ్జెట్‌పై ఓజరిగిన ఓటింగ్‌కు గైర్హాజరయ్యారు. ఈ ఎమ్మెల్యేల క్రాస్ ఓటింగ్ కారణంగా కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ సింఘ్వి ఓటమిపాలయ్యారు. దీంతో తిరుగుబాటు ఎమ్మెల్యేలు రాజీందర్ రానా, సుధీర్ శర్మ, ఇందర్ దత్ లఖన్‌పాల్, దేవీందర్ కుమార్ భుటూ, రవీ ఠాకూర్, చేతన్య శర్మలపై స్పీకర్ అనర్హత వేటు వేశారు.

# పార్లమెంటు ఎన్నికల్లో రాముడి పేరుతో ప్రచారం చేస్తాం: బండి సంజయ్



హైదరాబాద్ / ఎల్బీ స్టేడియం: లోక్‌సభ ఎన్నికల్లో రాముడి పేరు చెప్పుకునే ప్రచారం చేస్తామని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రజలు మాజీ సిఎం కెసిఆర్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని పిలుపునిచ్చారు. జై శ్రీరామ్ అన్న పేరు మనం స్మరిస్తుంటే బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు గజగజ వణుకుతున్నారని ఎద్దేవా చేశారు. బిజెపి నేతలకు తప్పా ఎవరికైనా రాముడి పేరు పలికే అర్హత ఉందా అని ప్రశ్నించారు. తమ పార్టీ ప్రధాని అభ్యర్థి మోడీ మరి కాంగ్రెస్ ప్రధాని అభ్యర్థి ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. వందరోజులు అయిపోయింది రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకు ఇంకెంతకాలం పడుతుందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఎలా ఓట్లు అడుగుతారో చూస్తామన్నారు. రాష్ట్రంలో టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకులు జరిగితే కొట్లాడింది బిజెపి నాయకులని, ఈ విషయంలో మాపార్టీ నేతలు జైలుకు కూడా వెళ్లారని గుర్తు చేశారు. మా కుంటుంబాలను పక్కన పెట్టి నిజాం, రజాకార్ల, కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పోరాడామని తెలిపారు. కానీ ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారని, కాంగ్రెస్ నేతలు కూడా బిజెపి పోరాటం మాకు అధికారాన్ని తెచ్చి పెట్టిందని చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని ప్రజలను నమ్మించడంలో కాంగ్రెస్ సక్సెస్ అయిందన్నారు. ఈసమావేశంలో బిజెఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాయలశంకర్, రాకేష్‌రెడ్డి, సూర్యానారాయణగుప్తా, వెంకటరమణరెడ్డి రాష్ట్ర నాయకులతో పాటు, వివిధ జిల్లాలకు చెందిన అధ్యక్షులు, అసెంబ్లీ ఇంచార్జ్‌లు పాల్గొన్ని ప్రసంగించారు. ఎల్బీ స్టేడియం సభకు రాజాసింగ్ దూరం: సికింద్రాబాద్ సోషల్ మీడియా బృందం సమావేశంతో పాటు ఎల్బీస్టేడియంలో జరిగిన బిజెపి విజయ సంకల్ప సమ్మేళన సభకు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ దూరంగా ఉన్నారు. వారం రోజుల కితం పార్టీ నిర్వహించిన విజయ సంకల్ప యాత్రకు కూడా ఆయన హాజరుకాలేదు. ఇటీవల హైకమాండ్ మొదటి జాబితాలో హైదరాబాద్ ఎంపి అభ్యర్థి మాధవిలతను ప్రకటించడంపై ఆయన విముఖత వ్యక్తం చేశారు.

# గుజరాత్ తీరంలో ఆరుగురు పాకిస్తానీల అరెస్ట్



పోర్బందర్ : రూ. 400 కోట్లు విలువ చేసే మాదకద్రవ్యాలు రవాణా చేస్తున్న ఒక పడవలో నుంచి ఆరుగురు పాకిస్తానీలను గుజరాత్ పోర్బందర్ సమీపంలో అరెస్టు చేసినట్లు అధికారులు మంగళవారం వెల్లడించారు. తమకు అందిన ఒక కూపీ ఆధారంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి), భారతీయ కోస్ట్‌గార్డ్, గుజరాత్ ఉగ్రవాద నిరోధక బృందం (ఎటిఎస్) సోమవారం రాత్రి భారత భూభాగంలోకి ప్రవేశించబోయిన పాకిస్తానీయులను అరెస్టు చేశారు. గుజరాత్‌ఎటిఎస్ సమాచారం ప్రకారం, ఒక భారతీయ పడవను ఉపయోగించుకుని ఢిల్లీ, పంజాబ్‌లకు నిషిద్ధ మాదకద్రవ్యాలను అక్రమంగా చేరవేయడానికి ఆ ఆరుగురు వ్యక్తులు ప్రయత్నించారు.

# కుప్పకూలిన మిలిటరీ విమానం: 15 మంది మృతి



మాస్కో: రష్యాలో 15 మందితో బయలుదేరిన ఓ మిలిటరీ రవాణా విమానం టేకాఫ్ అయిన కొద్ది సేపటికే కుప్ప కూలింది. ఇల్ 76 అనే మిలిటరీ కార్గో విమానం మంగళవారం పశ్చిమ రష్యా లోని ఎయిర్‌బేస్ నుంచి 15 మందితో టేకాఫ్ అయ్యిందని రష్యా రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది. కాసేపటికే విమానం లోని ఇంజిన్‌లో మంటలు చెలరేగడంతో ఇవానోవో ప్రాంతంలో కుప్పకూలినట్టు ప్రకటించింది.

# వారసత్వ సంపదను విస్మరించిన గత పాలకులు

**- మహాత్మా గాంధీ దార్శనికతే స్ఫూర్తిగా మా పాలన**

**- సబర్మతి ఆశ్రమంలో ప్రధాని మోడీ ఉద్ఘాటన**

అహ్మదాబాద్: దేశ వారసత్వ సంపదను పరిరక్షించడంలో గత ప్రభుత్వాలకు రాజకీయ చిత్తశుద్ధి లేదని ప్రధాని నరేంద్ర మోడీ విమర్శించారు. తన వారసత్వ సంపదను భద్రపరుచుకోలేని దేశం తన భవిష్యత్తును కూడా కోల్పోతుందని ఆయన అన్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలోగల సబర్మతి వద్ద రూ. 1,200 కోట్ల వ్యయంతో చేపట్టిన గాంధీ ఆశ్రమం స్మారక మాస్టర్‌ప్లాన్‌ను ప్రధాని మోడీ మంగళవారం ప్రారంభించారు. అంతేగాక 1930 మార్చి 12న మహాత్మా గాంధీ చేపట్టిన దండి యాత్ర(ఉప్పు సత్యాగ్రహం) వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో పునరాభివృద్ధి చేసిన కొచ్రబ్ ఆశ్రమాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ మహాత్ముడి సబర్మతి ఆశ్రమం దేశానికి మాత్రమే కాక యావత్ మానవాళికి వారసత్వ సంపదని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనే కాక వికసిత భారత్‌లో కూడా సబర్మతి ఆశ్రమం యాత్రాస్థలిగా నిలిచిపోయిందని ఆయన చెప్పారు. బాపూజీ దార్శనికత మన దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం స్పష్టమైన మార్గదర్శనం చేస్తోందని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ఏర్పడిన ప్రభుత్వాలకు దేశానికి చెందిన వారసత్వ సంపదలను కాపాడుకునే మనస్తత్వం కాని రాజకీయ చిత్తశుద్ధి కాని గత ప్రభుత్వాలకు లేకుండా పోయిందని ఆయన విమర్శించారు. భారతదేశాన్ని విదేశీ దృష్టితో చూసే అలవాటు ఒక కారణమైతే బుజ్జగింపు రాజకీయాలు మరో కారణమని, వీటి వల్లే దేశంలో ఘనమైన వారసత్వ సంపద నాశనమవుతోందని ప్రధాని వ్యాఖ్యానించారు.

ఆక్రమణలు, అపరిశుభ్రత, అవ్యవస్థ వంటి వన్నీ వారసత్వ సంపదను హైజాక్ చేశాయని ఆయన తెలిపారు. ఒకప్పుడు 120 ఎకరాలలో విస్తరించి ఉన్న సబర్మతి ఆశ్రమం ఇప్పుడు 5 ఎకరాలకు కుదించుకుపోయిందని, గతంలో 63 భవనాలు ఉండగా ఇప్పుడు కేవలం 36 మాత్రమే ఉన్నాయని ఆయన తెలిపారు. మిగిలి ఉన్న ఈ 36 భవనాలలో కేవలం మూడు మాత్రమే పర్యాటకుల సందర్శనకు నోచుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు సందర్శించి, ఆరాధించి , అనుభూతి చెందే సబర్మతి ఆశ్రమాన్ని పరిరక్షించుకునే బాధ్యత 140 కోట్ల మంది భారతీయులు అందరిపైన ఉందని ఆయన చెప్పారు. పురాతన భవనాలను వాటి అసలు రూపంలోనే పునరుద్ధరించాలన్నది ప్రభుత్వ సంకల్పమని, ఒకవేళ కొత్త భవనాన్నే నిర్మించవలసి వస్తే సాంప్రదాయ పద్ధతిలో వాటి నిర్మాణం జరగాల్సిన అవసరం ఉందని ప్రధాని అన్నారు.

భవిష్యత్ తరాలు సబర్మతి ఆశ్మాన్ని సందర్శించినపుడు ఈ ఆశ్రమానికి చెందిన ఒక మహాత్ముడు తన చరఖా శక్తితో దేశ ప్రజలందరిలో



చైతన్యం నింపి స్వాతంత్ర్య ఉద్యమానికి కొత్త ఊపిరి పోశాడన్న విషయాన్ని అర్థం చేసుకుంటాయని ప్రధాని అన్నారు. శతాబ్దాలుగా బానిసత్వంలో మగ్గుతున్న దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన బాపూజీ కొత్త ఆశను, విశ్వాసాన్ని నింపారని ఆయన చెప్పారు. గ్రామ స్వరాజ్యం, స్వయం సమృద్ధితో కూడిన భారత్ రావాలని మహాత్మా గాంధీ కలలు కన్నారని, ఆయన స్ఫూర్తితోనే ఆత్మనిర్భర్ భారత్, స్వదేశీ వంటి ప్రయత్నాలకు తన ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆయన చెప్పరు. గుజరాత్‌లో 9 లక్షల మంది రైతులు ప్రకృతి సేద్యాన్ని చేపట్టారని, దీని వల్ల 3 లక్షల టన్నుల యూరియా ఆదా అయిందని ఆయన చెప్పారు.

ఖాదీకి ప్రోత్సాహం, గ్రామాలను బలోపేతం చేయడం ఈ కృషిలో భాగమేనని, ఆర్థిక వ్యవస్థలో మహిళలు పెద్ద పాత్రను పోషించేలా తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. నేడు స్వయం సహాయక గ్రూపులలో పనిచేస్తున్న 1 కోటి మందికి పైగా మహిలలు లక్షాధికారులుగా మారారని, తన ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తే 3 కోట్ల మంది లక్షాధికారి సోదరీమణులను చూడాలన్నదే తన స్వప్నమని ప్రధాని మోడీ తెలిపారు. పేదరికం నిర్మూలనకు తాము చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని, గత 10 ఏళ్లలో తమ ప్రభుత్వం తీసుకున్న విధానాల కారణంగా 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని ఆయన తెలిపారు. బాపూజీ ఎక్కడున్నా తమ ప్రభుత్వాన్ని దీవిస్తారని తాను నమ్ముతున్నానని మోడీ చెప్పారు.

భారత్ కొత్త రికార్డులను సృష్టిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్న ఈ అమృత కాలంలో మహాత్ముడి ఈ తపోస్థలి మనందరికీ గొప్ప స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. బాపూజీ ఉద్బోధించిన అహింస, సత్యసంధత దేశం పట్ల భక్తిభావాన్ని పెంపొందించడంతోపాటు మానవసేవయే మాధవ సేవ అన్న సేవాభావాన్ని నింపుతుందని ఆయన తెలిపారు. సబర్మతి ఆశ్రమం ద్వారా నేటికీ అభాగ్యులకు ఆశ్రయం లభించడమే ఇందుకు సజీవ సాక్షమని ఆయన అన్నారు. వారణాసిలోని కాశీ క్షేత్రాన్ని అభివృద్ధి చేయడంపై తమ ప్రభుత్వం చూపిన చిత్తశుద్ధి వల్ల గడచిన రెండేళ్లలో రెండు కోట్ల మందికి పైగా భక్తులు ఆ ఆలయాన్ని సందర్శించగలిగారని ఆయన తెలిపారు. అయోధ్యలో రామాలయ విస్తరణ ప్రాజెక్టు కోసం 200 ఎకరాల భూమిని విడిపించగలిగామని మోడీ తెలిపారు. రామాలయ ప్రాణ ప్రతిష్ట జరిగిన 50 రోజుల్లోనే ఒక కోటి మందికిపైగా భక్తులు ఆలయాన్ని సందర్శించారని ఆయన తెలిపారు. గుజరాత్‌లోని శ్రీకృష్ణుని ద్వారక కూడా అభివృద్ధికి నోచుకుందని ఆయన తెలిపారు. సర్దార్ పటేల్ చేపట్టిన సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణం ఒక చారిత్రక ఘట్టమని, వేలాది సంవత్సరాల పూర్వం నాటి లోథాల్ రేవుతో సహా గుజరాత్‌లోని అనేక ప్రపంచ వారసత్వ ప్రదేశాలు అభివృద్ధి చెందాయని ప్రధాని తెలిపారు. స్వాతంత్ర్య సంగ్రామంతో ముడిపడిన వారసత్వ స్థలాల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ప్రచారాన్ని నిర్వహించిందని ఆయన చెప్పారు. రాజ్‌పథ్ వంటి జాతీయ స్ఫూర్తివంతమైన ప్రదేశాలు కర్తవ్య పథ్‌గా అభివృద్ధి చెందాయని ప్రధాని తెలిపారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com